ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 16-08- 2026 సంపుటి: 17, సంచిక: 134, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

### పేదల సంక్షేమమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## రేషన్ కార్డు కేవలం కాగితం కాదు.. పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవం





- తెలంగాణ లో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం ఉండదు
- విధ్వంసం మైన తెలంగాణను వికాసం వైపు నడుపుతున్నాం
- స్మార్ట్ కార్డులను ప్రారంభించి లబ్దిదారులకు అందించారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సంగారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 15( ప్రజా కలం):
స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సంగారెడ్డి లోని అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నిత్యావసర సరుకులు అందించేందుకు రేషన్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని, అయితే పేదల సంక్షేమం కోసం గతంలో వారు ఏం చేశారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని గతంలో విమర్శలు చేసిన వారు ఇప్పుడు వాస్తవాలను చూడాలని అన్నారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. సన్నధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాల్‌కు రూ. 500/- బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా మొత్తాన్ని పెంచి ఏడాదికి రూ. 12 వేల చొప్పున అందిస్తున్నామని,

తరువాయి 2వ పేజీలో...

## జగ్గారెడ్డి లాంటి నాయకుడు మనకు దొరకడు

జగ్గారెడ్డి ప్రజల మనిషి - సంగారెడ్డి సభలో సీఎం రేవంత్ రెడ్డి 2



### ప్రతి హృదయం వందేమాతరం నినాదంతో

# మార్మోగుతోంది

## ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని మోదీ

- ఎందరో వీరుల బలిదానాల ఫలితమే స్వాతంత్ర్యం
- తొలిసారిగా ఎర్రకోట వద్ద వందేమాతరం గీతాన్ని ఆలపించాం
- వికసిత్ భారత్-2047 లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం
- భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా ఎదుగుతోంది

న్యూఢిల్లీ, ఆగస్టు 15: దేశంలోని ప్రతి హృదయం వందేమాతరం నినాదంతో మార్మోగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. 80వ భారత స్వాతంత్ర్య వేడుకల నేపథ్యంలో శనివారం ఉదయం ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురుతోందన్నారు. ఎందరో వీరుల బలిదానాల ఫలితమే స్వాతంత్ర్యం అని వివరించారు. తొలిసారిగా ఎర్రకోట వద్ద వందేమాతరం గీతాన్ని ఆలపించామని అన్నారు. దేశం కొత్త ఉత్సాహంతో ముందుకెళ్తోందని పేర్కొన్నారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా ఎదుగుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

### జిల్లా సర్వతోముఖాభివృద్ధికి

# ప్రజా ప్రభుత్వం కృషి

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ గా ముందుకు

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**కరీంనగర్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి**

**జాతీయ పతాక ఆవిష్కరణ.. స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం**




కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం)
రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన మంత్రి అడ్లూరి స్వాతంత్ర్య సమర యోధులను ఘనంగా సన్మానించారు. కరీంనగర్ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులకు ప్రసంశ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

తరువాయి 2వ పేజీలో...



### గోల్కొండ కోటలో పంద్రాగస్టు వేడుకలు

హైదరాబాద్, ఆగస్టు 15 (ప్రజాకలం) :
భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. గోల్కొండ కోటపై తొలిసారి వందేమాతరం గీతాలాపన చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, మేము పటిష్టమైన శాంతిభద్రతలను నిర్ధారిస్తూ, తెలంగాణను పెట్టుబడులు, పరిశ్రమలు, అంతర్జాతీయ కార్యక్రమాలకు సురక్షితమైన గమ్యస్థానంగా నిలబెడుతున్నామని పేర్కొన్నారు. ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా నెహ్రూ పేర్కొన్నారు.

### ఆహార భద్రతకు

# ప్రజా ప్రభుత్వం పెద్దపీట

## ఆకలి లేని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు: మంత్రి సీతక్క**



ములుగు, ఆగస్టు 15 (ప్రజా కలం):
పేదల ఆకలి తీర్చుటకు, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఆహార భద్రత కార్డులు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో నిర్వహించిన పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పేద కుటుంబాలు కూడా నాణ్యమైన సన్న బియ్యంతో రెండు పూటలా కడుపునిండా భోజనం చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నాణ్యమైన బియ్యం తినాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. సన్న బియ్యం ప్రయోజనం ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి అందాలంటే రేషన్ కార్డు కీలకమని, అందుకే అర్హులైన పేద కుటుంబాలకు

తరువాయి 2వ పేజీలో...



### ఇక పై అవినీతి లేకుండా

# పారదర్శకంగా రేషన్ పంపిణీ

## స్మార్ట్ కార్డులతో లబ్ధిదారులకు తప్పనున్న ఇబ్బందులు

- మార్పులు చేర్పులు మరింత సులభం
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం ఆపలేదు
- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని కాంచనంగా ప్రారంభించిన రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 15:
ఇకపై రేషన్ పంపిణీ వ్యవస్థ మరింత సులభతరం కానున్నదని, అత్యంత పారదర్శకంగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా రేషన్ పంపిణీ వ్యవస్థకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ కలెక్టర్ కుష్బూ గుప్తా తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల జారీకి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డులు జారీ కాలేదని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా కోటీ ఐదు లక్షల స్మార్ట్ కొత్త రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలిపారు. కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం ద్వారా అదనంగా సన్నబియ్యం అందించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో కొత్తగా మంజూరు చేసిన కార్డులతో కలిపి మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 2,79, 523 కు చేరిందన్నారు. వీటితో 9,61,377 మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. డిజిటల్ రేషన్ కార్డులతో పారదర్శకత సాంకేతికతను వినియోగించుకుని రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా మార్చినట్లు మంత్రి తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

# ప్రజా సంక్షేమమే ధ్యేయం

## 2.50 లక్షల మంది అర్హులకు కొత్త సామాజిక భద్రతా పింఛన్లు



### జిల్లాలో 30,909 కొత్త రేషన్ కార్డులు

**పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో నిర్మాణానికి రూ. 8.40 కోట్లు**

**రూ. 82 కోట్లతో నాలుగు వరుసల పెద్దపల్లి బైపాస్ రోడ్డు**

**కోకాకోలా సంస్థ రూ. 700 కోట్లకు పైగా పెట్టుబడితో జిల్లాకు రాక**

**ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు**

పెద్దపల్లి,ఆగస్టు15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం,జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణా రావు అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెద్దపల్లి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణా రావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం,జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని,సుమారు 200 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి 1 ట్రిలియన్,2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం దూసుకెళ్తోందని తెలిపారు.జిల్లాలో నూతన సామాజిక భద్రతా పింఛన్లతో పాటు,గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్,

తరువాయి 2వ పేజీలో...

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

ఇప్పటివరకు రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.21 వేల కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గత 32 నెలల్లో రైతులు పండించిన ధాన్యానికి సంబంధించి రూ.90 వేల కోట్లను రైతుల ఖాతాలకు బదిలీ చేశామని చెప్పారు. రెండున్నరేళ్లలో రైతుల కోసం మొత్తం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు,డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా తమ ప్రభుత్వం రెండేళ్లలో సుమారు 7 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం తెలంగాణలో ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులకు పెన్షన్లు అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉన్న వారికి పెన్షన్లు అందిస్తామని చెప్పారు. రెండున్నరేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఉద్యోగ ఖాళీలను గుర్తించి భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుద్యోగ యువత మాయమాటలకు లోనుకాకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపిస్తూ ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజల ఆశీర్వాదం తమ ప్రభుత్వానికి కొనసాగాలని కోరారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి పోటీ చేయాలా వద్దా అన్నది ఆయన ఒక్కరి నిర్ణయం కాదని, కాంగ్రెస్ అగ్ర నాయకత్వం నిర్ణయిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. రాహుల్ గాంధీతో జగ్గారెడ్డికి ఉన్న అనుబంధాన్ని రాముడు–హనుమంతుడి సంబంధంతో పోల్చారు. ఎన్నికల్లో ఓడిపోయి నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల కోసం పనిచేస్తున్న జగ్గారెడ్డి వంటి నాయకుడు ప్రజా జీవితంలో ఉండాల్సిన అవసరం ఉందని, ఆయనకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 1980లో మెదక్ జిల్లా ప్రజలు ఇందిరాగాంధీకి బ్రహ్మరథం పట్టారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పునాది పడిందన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించడంలో ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మహిళా సాధికారతలో భాగంగా కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని మంత్రి కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ ముందుకు సాగిందని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. తెలంగాణను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయాలన్న దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోతుందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు అందించేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు 1.06 కోట్ల రేషన్ కార్డులు అందిస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డులోని ప్రతి కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు మంజూరు ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సన్నధాన్యానికి బోనస్ చెల్లిస్తూ రైతులను ఆదుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు. టామ్‌టామ్ వంటి సంస్థల ద్వారా నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్, శాసనసభ్యులు సంజీవరెడ్డి, నవీన్ యాదవ్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్, మాజీ శాసనసభ్యులు జయప్రకాశ్ రెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డి లాంటి నాయకుడు మనకు దొరకడు

## జగ్గారెడ్డి ప్రజల మనిషి- సంగారెడ్డి సభలో సీఎం రేవంత్ రెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 15( ప్రజా కలం):

రాహుల్ గాంధీ రాముడు అయితే.. ఆయన భక్తుడు హనుమంతుడు జగ్గారెడ్డి రాముడు ఏం ఆదేశిస్తే ... హనుమంతుడు అది పాటించాలి అన్నారు. జగ్గారెడ్డి ఎక్కడ పోటీ చేయాలో రాహుల్ గాంధీ చెప్తారు. రాహుల్ గాంధీ మాట ను తూచా తప్పకుండా పాటించే నాయకుడు జగ్గారెడ్డి లాంటి వారు ప్రజా నాయకుడు అవసరం నా కంటే ఎక్కువ ప్రజలను అందుబాటులో ఉండేది జగ్గారెడ్డి యే ఉంటారు అన్నారు..ఆయనకే మొదటి మార్కులు వేస్తాను అన్నారు. జగ్గారెడ్డి నీ ఒడ గొట్టుకున్న దురదృష్టవంతులు మీరే జగ్గారెడ్డి లాంటి నాయకుడి ఉన్నందుకు అదృష్టవంతులు కూడా మీరే సూచించారు. వెయ్యి కోట్లు ఇచ్చినా ఇలాంటి నాయకుడు దొరకడు అన్నారు. అక్కను ఇచ్చేది అక్కను ఇస్తా.. జగ్గన్న కి ఇచ్చేది జగ్గన్నకి ఇస్తా అన్నారు. కర్నాటక లో బోసు రాజు ను మంత్రి ని చేసి ఆ తర్వాత ఎంఎల్సీ ఇచ్చారు. జగ్గారెడ్డి విషయం లో ఏం జరుగుతుందో నాకు కూడా తెలియదు. అది రాహుల్ గాంధీ డిసైడ్ చేస్తాడు నేను పోటీ చేయను.. అని ఇంకోసారి అనొద్దు జగ్గన్న అని అన్నారు.జగ్గారెడ్డి వచ్చే ఎన్నికల్లో ఎక్కడ నుండి పోటీ చేయాలి అనేది అది రాహుల్ గాంధీ చూసుకుంటారు అని అన్నారు.



# ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట

మొదటి పేజీ తరువాయి...

కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. గతంలో రేషన్ కార్డు కోసం ఎంతోమంది పేదలు ఎదురుచూశారని, ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి రేషన్ కార్డులు అందించే ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా ఆరోగ్యశ్రీ తో పాటు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు కీ ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేని పేద కుటుంబాలను గుర్తించి వారికి ముందుగా కార్డులు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్నవారి కంటే నిజమైన పేదలు, నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొనుగోలు శక్తి లేని కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ముందుగా అందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పేదలకు ఏ పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎవరిని సంప్రదించాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తూ వారికి అధికారులు మార్గదర్శకులుగా ఉండాలని మంత్రి సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకొని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం

మొదటి పేజీ తరువాయి...

మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ల లబ్ధిని,అలాగే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని మరింత విస్తరిస్తున్నట్లు వెల్లడించారు. రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైతు భరోసా కింద నిధులు జమ చేయడంతో పాటు,ప్రతి క్వింటాల్ సన్నవడ్లకు బోనస్ అందించి ఖరీఫ్,రబీ సీజన్లలో భారీగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని,పేదల సొంతింటి కల సాకారానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం లబ్ధిదారుల ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నమైన ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటుతో పాటు,రూ. 82 కోట్ల వ్యయంతో నాలుగు వరుసల జైపూర్ రోడ్డు నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషితో రామగిరి మండలం రత్నాపూర్ లో రూ. 700 కోట్లకు పైగా పెట్టుబడితో కోకోకోలా పరిశ్రమ ఏర్పాటు కానుండటం జిల్లా పారిశ్రామిక ప్రగతికి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలకు పెద్దపీట వేయనుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ సంగీత నాటక అవార్డు గ్రహీత దరిశెట్టి రామయ్యను,విపత్కర పరిస్థితుల్లో వరదల సమయంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన సాహసికులను ఘనంగా సన్మానించడంతో పాటు,విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది పోలీసులకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవా పతకాలు అందజేశారు.వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 244 మంది అంకితభావం గల ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో సత్కరించగా,విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,అదనపు కలెక్టర్లు బి.శ్రీరాములు,జె.అరుణ శ్రీ,డిసిపి రాంరెడ్డి,ఆర్డీఓ బి.గంగయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,కలెక్టరేట్ ఏఓ ప్రకాష్,జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి హృదయం వందేమాతరం నినాదంతో మార్మోగుతోంది

మొదటి పేజీ తరువాయి...

సంకల్పం దృఢంగా ఉంటే కఠిన సవాళ్లను సునాయాసంగా ఎదుర్కోవచ్చునని ప్రధాని మోదీ తెలిపారు. సంకల్పం, కలలు ఉన్నతంగా ఉంటే.. సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. ఇవాళ ప్రపంచమంతా భారత్‌వైపు చూస్తోందన్నారు. శౌచాలయాలు 4 రెట్ల వేగంతో నిర్మించామని గుర్తు చేశారు. పేదలకు ఇళ్లు 3 రెట్ల వేగంతో నిర్మించామని తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా మెట్రోరైళ్ల సదుపాయాలు పెంచామని వివరించారు. ఆత్మనిర్భర భారత్ సాధనే మన లక్ష్యమని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఆత్మ విశ్వాసం పెంచుకోవడంతోపాటు స్వయం సమృద్ధి సాధించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. వోకల్ ఫర్ లోకల్ నినాదంతో ముందుకెళ్తున్నామని అన్నారు. పలు ప్రాంతాల్లో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి విపత్తుల వల్ల ప్రభావితమైన కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలుస్తుందని అన్నారు. డిజిటల్ ప్రపంచంలో ఎలక్ట్రానిక్ వస్తువుల్లో చిప్ ప్రాముఖ్యత పెరిగిందని వివరించారు. సెమీకండక్టర్ల రంగంలో స్వావలంబన దిశగా కీలక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మూడు ప్రధాన సెమీకండక్టర్ ప్లాంట్లు కార్యకలాపాలు చేపట్టాయని గుర్తు చేశారు. ఏడెనిమిదేళ్లలో దాదాపు 8 సెమీకండక్టర్ ప్లాంట్లు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ప్రధాని మోదీ తెలిపారు. 200 గిగావాట్ల అణుఇంధనం ఉత్పత్తి మన లక్ష్యమన్నారు. అలాగే ఐదు అణు రియాక్టర్ల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోని 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందిస్న?న్నామని చెప్పారు. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ లైన్ ద్వారా వంట గ్యాస్ అందిస్తున్నామని వివరించారు. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం అని నొక్కి చెప్పారు. దేశాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. 12 ఏళ్లలో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు. రైల్వే కోచ్, మొబైల్ ఫోన్ల తయారీ పెరిగిందని వివరించారు. డిజిటల్ ట్రాన్సాక్షన్స్ 100 రెట్లు పెరిగాయని గుర్తు చేశారు. ప్రతీ పని అనేక రెట్ల వేగంతో జరుగుతున్నాయని పేర్కొన్నారు. రైల్వే ఎలక్ట్రిఫికేషన్‌ను 30 నుంచి వందశాతానికి పెంచామన్నారు. తాజాగా తొలి హైడ్రోజన్ రైలును కూడా ప్రారంభించామని వివరించారు. అనేక చట్టాలను మార్చామని తెలిపారు. కరోనా మహమ్మారి ప్రపంచాన్నే ముంచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా నుంచి బయటపడగానే యుద్ధాలు ముంచేశాయని పేర్కొన్నారు. ముందు ఉక్రెయిన్ యుద్ధం.. ఇప్పుడు ఇరాన్ యుద్ధం అని వివరించారు. యుద్ధాలు వస్తే ఇంధనం, ఎరువులు దొరకవని కొందరు భయపెట్టారని.. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలకు లోటు రానివ్వలేదని చెప్పారు. సంక్షోభం వస్తుందని ముందే ఊహించి.. ముందస్తు ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. యూరియా, డీఏపీ ధరలు పెరిగినా.. ఇక్కడ సబ్సిడీకి ఇస్తున్నామని పేర్కొన్నారు. భారత్‌లో స్థిరమైన ప్రభుత్వం ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. 2014 తర్వాత 40 దేశాలతో ట్రేడ్ అగ్రిమెంట్‌లు చేశామని గుర్తు చేశారు. మన టెక్స్‌టైల్, ఫార్మా, మత్స్య సంపద మనల్ని రక్షిస్తోందని చెప్పారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నారు. భారత్ నుంచి రక్షణ రంగ ఎగుమతులు పెరగాలని ఆకాంక్షించారు. గత 12 ఏళ్లలో రక్షణ రంగ ఉత్పత్తి 4 రెట్లు పెరిగిందన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తి 5 రెట్లు పెరిగిందని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ తయారీ 7 రెట్లు, మొబైల్ ఫోన్ల ఉత్పత్తి 33 రెట్లు పెరిగిందని వివరించారు. భారత్ 6జీ టెక్నాలజీని ప్రపంచమంతా తీసుకెళ్లాలని తెలిపారు. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో భారత్ నుంచి 50 సంస్థలు ఉండాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. దేశంలో నక్సలిజాన్ని అంతమొందించామన్నారు. నక్సలిజం, మావోయిజం ఎంతోమంది యువకులను బలి తీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో ఎంతమంది సైనికులు చనిపోయారో.. నక్సలిజంతో అంతమంది పోలీసులు చనిపోయారని పేర్కొన్నారు. నక్సలిజం భావజాలం ఉన్నవారిని కట్టడి చేయాల్సి ఉందన్నారు. కానీ దేశంలో చాలామంది మావోవాదులు ఉన్నారని చెప్పారు.

# ఇక పై అవినీతి లేకుండా పారదర్శకంగా రేషన్ పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

కుటుంబ సభ్యుల వివరాల్లో మార్పులు, కొత్త సభ్యుల చేరిక, వివాహం అనంతరం పేర్ల మార్పు వంటి ప్రక్రియలను మరింత సులభతరం చేయడమే స్మార్ట్ రేషన్ కార్డుల ప్రధాన ఉద్దేశమన్నారు. రేషన్ దుకాణాలకు ప్రభుత్వం నుంచి వచ్చిన సరుకులు, వాటి నిల్వలు, లబ్ధిదారులకు పంపిణీ చేసిన సరుకుల వివరాలను సైతం పారదర్శకంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డులోని వివరాలను లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో పరిశీలించుకోవచ్చన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడటం, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడం, అవినీతికి అవకాశం లేకుండా చేయడమే ఈ విధానం లక్ష్యమని తెలిపారు.గత రెండున్నరేళ్లలో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగించడంతో పాటు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యానికి బోనస్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు అందించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలను మాత్రం ఆపడం లేదని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుని పిల్లలు జ్ఞానాన్ని పెంపొందించుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, స్వయం సమృద్ధి కోసం మహిళా సంఘాలు, రైతు సంఘాలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**స్మార్ట్ రేషన్ కార్డుతో సేవలు మరింత సులభం: ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆహార భద్రత, ఆరోగ్య భద్రతకు రేషన్ కార్డు ఎంతో కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుంచి 2023 వరకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదని, కుటుంబంలో కొత్తగా చేరిన సభ్యుల పేర్లను కూడా చేర్చుకునే అవకాశం లేక అనేక మంది ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీకి చర్యలు చేపట్టిందన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 63,367 రేషన్ కార్డులు ఉన్నాయని, వీటిలో సుమారు 20వేల కొత్త రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు.మే 31వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోందని, తదుపరి దశలో అర్హులైన వారికి కూడా స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు.స్మార్ట్ రేషన్ కార్డులోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలు మొబైల్‌లో కనిపిస్తాయని ఎమ్మెల్యే వివరించారు. కుటుంబంలో కొత్త సభ్యులను చేర్చడం, అర్హత మేరకు పేర్లను తొలగించడం వంటి ప్రక్రియలను కూడా సులభతరం చేసినట్లు తెలిపారు.

స్మార్ట్ రేషన్ కార్డులను ఎవరూ ట్యాంపరింగ్ చేయడం లేదా నకిలీ కార్డులు రూపొందించడం వంటి చర్యలకు పాల్పడవద్దని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**స్మార్ట్ కార్డుతో వివరాల పరిశీలన సులభం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కార్డులో నమోదైన కుటుంబ సభ్యుల వివరాలను ఎప్పుడైనా సులభంగా పరిశీలించుకోవచ్చన్నారు. పేర్లు చేర్చడం లేదా తొలగించడం వంటి వివరాలను కూడా తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

దీనివల్ల లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గుతుందని, రేషన్ డీలర్లకు కూడా వివరాలను స్పష్టంగా తెలియజేయడం సులభమవుతుందని తెలిపారు.

లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మేయర్ జి. మమత, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ మూడావత్ బాలకోటి, డి. ఎస్.సి.ఓ గంప శ్రీనివాస్, జిల్లా అధికారులు, స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి

మొదటి పేజీ తరువాయి...

80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, విద్యార్థిని, విద్యార్థులకు, జర్నలిస్టులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

భారత స్వాతంత్ర్య సాధన కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను, రాజ్యాంగ నిర్మాతలను ఈ సందర్భంగా స్మరించుకుందామని స్వాతంత్ర్య సాధనకు పోరాడిన త్యాగధనుల అందరికీ ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నమని మంత్రి తెలిపారు.

ప్రజా పాలనలో స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి అన్నారు. కరీంనగర్ జిల్లాలో నిర్వహించే అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తున్నారని మంత్రి అడ్లూరి అన్నారు.

మహాలక్ష్మి పథకంలో 9 డిసెంబర్ 2023న ప్రారంభించిన పథకం మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని జిల్లాలో మహిళలు, బాలికలు సద్వినియోగం చేసుకుంటున్నారని మంత్రి వివరించారు. ఇప్పటి వరకు 8 కోట్ల3 లక్షల ప్రయాణాలు చేసి తద్వారా రూ. 366 కోట్ల 31 లక్షల రూపాయల లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు.పౌరసరఫరాల శాఖ ద్వారా కరీంనగర్ జిల్లాలో ఇప్పటి వరకు ఒక లక్షా 58 వేల లబ్దిదారులకు 9 లక్షల 23 వేల 755 గ్యాస్ సిలిండర్లను రూ. 500లకు సరఫరా చేయడం జరిగిందని మంత్రి వివరించారు. ఇందుకు గాను 29 కోట్ల 78 లక్షల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని మంత్రి తెలిపారు.

గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేస్తోందని జిల్లాలో ఒక లక్షా 71 వేల 622 సర్వీసులకు గాను ఇప్పటివరకు రూ. 182 కోట్ల 30 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని మంత్రి వివరించారు. "రైతుభరోసా" పథకం ద్వారా ఈ వానాకాలం పంటకు గాను ఒక లక్షా 92 వేల 628 మంది రైతులకు రూ. 206 కోట్ల 82 లక్షల లను జమ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. సన్నరకం ధాన్యం విక్రయించిన 28 వేల 659 మంది రైతులకు 71 కోట్ల 17 లక్షల రూపాయల బోనస్ జమ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.జిల్లాలో మొదటి విడతలో 10 వేల 506 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఇప్పటికే 8 వేల 557 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి తెలిపారు. గృహ నిర్మాణాన్ని బట్టి దశలవారీగా ప్రభుత్వం 222 కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలలో జమ చేసినట్లు మంత్రి తెలిపారు. రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి 1500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అంతేకాకుండా ఇంటి పైకప్పు మార్చుకునేందుకు ప్రతి నియోజకవర్గానికి 500 మంది లబ్ధిదారులకు అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం ప్రతి గృహానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా 8 వేల 584 ఇందిరమ్మ ఇండ్లకు మరుగుదొడ్లు మంజూరయ్యాయని జిల్లాలో ఒక లక్ష 32 వేల 229 మంది లబ్దిదారులకు ప్రతి నెలా 30 కోట్ల 60 లక్షల రూపాయల చేయూత పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన మరింత మందికి కొత్త పింఛన్లు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఈ నేపథ్యంలో జిల్లాలో అర్హులందరికీ కొత్త పింఛన్లు అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు 47 వేల 138 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. 97 వేల 13 మంది కుటుంబ సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేశామని తెలిపారు. జిల్లాలో 3 లక్షల 22 వేల 198 కుటుంబాలకు గాను ప్రతి నెలా 6 వేల 63 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందించే ప్రక్రియను ప్రారంభించడం సంతోషకరమైన విషయమని రేషన్ కార్డుదారులందరికీ స్మార్ట్ కార్డులు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో జనవరి నుండి ఇప్పటి వరకు 14 వేల 932 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించడం జరిగిందని మంత్రి తెలిపారు. 42 కోట్ల 75 లక్షల రూపాయలను ప్రభుత్వం నెట్ వర్క్ ఆసుపత్రులకు చెల్లించినట్లు మంత్రి తెలిపారు."ఇందిరా మహిళా శక్తి" పథకం కింద 93యూనిట్లకు గానూ 2 కోట్ల 65 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 175 స్వయం సహాయక సంఘాలకు 26 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఒక వెయ్యి 706 మహిళా సంఘాలకు 165 కోట్ల 74 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు మంత్రి తెలిపారు.ఒక లక్ష 46వేల 610 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందని ఈ ఆర్థిక సంవత్సరంలో 374 మహిళా సంఘాలకు స్వంత భవనాలు నిర్మించేందుకు అనుమతి మంజూరు చేశామని మంత్రి తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ లో, గంగాధరలో పెట్రోల్ పంపులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించినట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల పాటు చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో 4 వేల 290 పెండింగ్ ఫైళ్లను పరిష్కరించినట్లు మంత్రి వివరించారు. 318 గ్రామపంచాయతీల్లో రోడ్డు భద్రత గ్రామసభలు నిర్వహించి 2 వేల 986 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు.

జిల్లాలోని అన్ని గ్రామాలలో 15 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. చొప్పదండి మండలం కోనేరుపల్లి, రామడుగు మండలం వెలిచాల గ్రామాలు ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా గుర్తింపు పొందడం విశేషమని మంత్రి తెలిపారు. సర్పంచుల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్ ను జిల్లా యంత్రాంగం అందుబాటులోకి తెచ్చిందని మంత్రి తెలిపారు. ప్రజలకు దూర భారాన్ని తగ్గించి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ నుండి డివిజన్ ప్రజావాణి ప్రారంభించింది. ఈ నెల 17 నుండి మండల కేంద్రాల్లో ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమల్లో భాగంగా భూవివాదాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సమగ్ర భూసర్వే కు శ్రీకారం చుట్టామని మొదటి దశలో జిల్లాలో 70 గ్రామాలు గుర్తించి 7 గ్రామాల్లో భూముల రీసర్వే చేస్తున్నట్లు మంత్రి వివరించారు. అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి సరిహద్దులను పకడ్బందీగా నిర్ణయిస్తున్నామని రైతు ప్రయోజనాల కోసం భూదార్ నెంబర్లు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు.శ్రీపాద ఎల్లంపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టుల అనుబంధ పనులకు సంబంధించి జిల్లాలో భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది.ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆరుతడి పంటలు, పప్పు దినుసులు, నూనె గింజలు, తృణ ధాన్యాలు, కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నమని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రైతులకు దీర్ఘకాలం ఆదాయం వచ్చే ఆయిల్ ఫాం పంటలు ప్రోత్సహించి సబ్సిడీ అందిస్తున్నామని ఆయన చెప్పారు.రైతు ప్రయోజనాల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని మంత్రి అడ్లూరి అన్నారు.

ఇందులో భాగంగా గత ఏడాది జిల్లాలో 6 వేల 130 ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు కాగా, ఈ వానాకాలంలో ఇప్పటివరకు 19 వేల 135 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం జరిగిందని ఈ వానాకాలం పంట కోసం 39 వేల 277 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులను, 22 వేల 714 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ఏడాది 2 కోట్ల 20 లక్షల చేప పిల్లలను చెరువుల్లో విడుదల చేసేందుకు ప్రక్రియ ప్రారంభించామని మంత్రి అడ్లూరి అన్నారు. తద్వారా జిల్లాలో 16 వేల మంది మత్స్యకారులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు.గత యాసంగి సీజన్‌లో 319 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాం.

## టీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డాక్టర్. రఘు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం)

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లిలోని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డా. రఘు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. రఘు మాట్లాడుతూ దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం లభించినప్పటికీ, సమాజంలోని ప్రతి వర్గానికి విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక భద్రత, సామాజిక న్యాయం అందినప్పుడే స్వాతంత్ర్య ఫలాలు ప్రతి కుటుంబానికి చేరుతాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మెట్ పల్లి కోరుట్ల ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం) పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ




కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమం నిర్వహించి, అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బంద లింగపూర్, గంగోని బాలయ్య, ఎర్రపూర్ మాజీ సర్పంచ్ భూక్య రాజు నాయక్, వెంకట్రావుపేట ఆదర్శ రైతు కొమిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏశాల శేఖర్ రెడ్డి, 11వ వార్డు బీసీ నాయకులు కల్లెం నరేష్‌తో పాటు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నాయకులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుని, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మెట్‌పల్లిలో ఇంద్రసేన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం) భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలోని కోనేరు ప్రాంతంలో గల ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఇంద్రసేన యూత్ ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంద్రసేన యూత్ నూతన అధ్యక్షులు అమ్ముల పవన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం సమర్పించారు. అనంతరం స్థానికులకు, యువజన సభ్యులకు మిఠాయిలు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం యువతరం బాధ్యతాయుతంగా ముందుండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేన యూత్ సభ్యులు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు.

## బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శికి మాజీ మంత్రి పరామర్శ..

వెల్గటూర్, ఆగస్టు 15, ప్రజాకాలం, ప్రతినిధి :బిఆర్ఎస్ వెల్గటూర్ మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్ నేత్ర వైద్య చికిత్స చేసుకోగా, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆయన ఇంటికివెళ్లి శనివారం పరిమర్శించారు. ప్రస్తుతం తన కంటి పరిస్థితి ఏ విధంగా ఉందో కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన విధంగా ప్రతి రోజు సరైన సమయంలో మందులను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చల్లూరి రాంచందర్ గౌడ్, నాయకులు ఎలేటి కృష్ణారెడ్డి, పత్తిపాక వెంకటేష్, సింహాచలం జగన్, రంగు తిరుపతి గౌడ్, మూగల సత్యం, కొప్పుల సురేష్, పొడేటి రవి గౌడ్, అనుమాల తిరుపతి, కొప్పుల విద్యాసాగర్, ఎర్రోళ్ల మహేష్, మెరుగు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మంత్రి అజారుద్దీన్

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం)

జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలను పరిశీలించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. పోలీస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను మంత్రి పరిశీలించి సంతోషం వ్యక్తం






చేశారు. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

మంత్రి వెంట జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో పాటు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం

### - అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం..
### - కరీంనగర్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులు పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి..



కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం)

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల భాగంగా కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి పాల్గొని అర్హులైన వారికి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలం ఏనాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్రం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారికి రేషన్ కార్డు పంపిణీ చేయడంతో పాటు రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ని అందిస్తున్నామని అర్హులైన వారికి మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ నెరవేర్చుతామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 5 లక్షల మందికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. అనేక భద్రత చర్యలు తీసుకొని స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లాలో 3 లక్షల 22వేల 198 రేషన్ కార్డులు ఉన్నాయని మంత్రి తెలిపారు. 2025 జనవరి నుండి ఇప్పటివరకు కరీంనగర్ జిల్లాలో 45,290 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. పాత రేషన్ కార్డులు 86,947 మంది సభ్యుల పేర్లను కొత్తగా చేర్చినట్లు మంత్రి వివరించారు. జిల్లాలో 566 రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలువురు ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, రాష్ట్రం మున్నూరు కాపు సంఘం చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థులకు సర్పంచ్ రూ.2 వేల ప్రోత్సాహకం

మెట్ పల్లి రూరల్,ఆగస్టు 15;(ప్రజా కలం):కొనరావుపేట ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం విద్యార్థుల సంఖ్యను పెంచి, గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివేలా ప్రోత్సహించేందుకు కోనరావుపేట గ్రామ సర్పంచ్ మారు గంగారెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2026-27 విద్యా సంవత్సరంలో కోనరావుపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికి వ్యక్తిగతంగా రూ.2,000 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ప్రైవేటు పాఠశాలల వైపు విద్యార్థులు వెళ్లకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సదుపాయాలను గ్రామ ప్రజలకు వివరించారు. ప్రభుత్వ బడిలో తమ పిల్లలను చేర్పించే తల్లిదండ్రులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ మారు



గంగారెడ్డి తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని ప్రతి కుటుంబం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జక్కని పరందాములు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణ ప్రతాప్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# దేశభక్తే మన ప్రథమ కర్తవ్యం కావాలి

### - గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్
### - ఘనంగా గాయత్రి విద్యానికేతన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




పెద్దపల్లి,ఆగస్టు15:
(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

దేశభక్తి, క్రమశిక్షణలను పెంపొందించడంలో జాతీయ పండుగలు ఎంతగానో దోహదపడతాయని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక గాయత్రి విద్యానికేతన్‌లో భారత 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని, ప్రదర్శించిన వివిధ కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం మనకు ఏం ఇచ్చింది అని కాకుండా దేశానికి మనం ఏం చేశాం అనే ఆలోచన ప్రతి ఒకరు కలిగి ఉండాలని అన్నారు. ఈ రోజు మనం పీలుస్తున్న ఈ స్వేచ్ఛా వాయువులు ఎందరో పోరాట వీరుల త్యాగఫలం అనీ, సమరయోధుల ఆశయ సాధనలో భాగంగా మనమంతా దేశ ఐక్యతను చాటేలా సోదర భావంతో మెలగాలని అన్నారు. అనంతరం గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ ఎందరో అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితమని, ప్రతి విద్యార్థి వారి స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు వివిధ దేశభక్తి గేయాలపై అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. 6, 7, 8 తరగతుల విద్యార్థులు రూపొందించిన పిరమిడ్ విన్యాసాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. కరాటే, కర్రసాము తదితర శిక్షణ పొందిన విద్యార్థులు చేసిన ప్రత్యేక సాహస విన్యాసాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. స్వాతంత్ర సంగ్రామం, జాతీయ నాయకులు, మహనీయుల త్యాగాలపై విద్యార్థులు చేసిన ఉపన్యాసాలు సభికుల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం) మున్సిపల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్ జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం జాతీయ గీతాన్ని




ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం మున్సిపల్ కార్మికులు ప్రతిరోజూ తెల్లవారుజామునే విధులకు హాజరై పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎండ, వానను లెక్కచేయకుండా వీధులు, కాలనీలు పరిశుభ్రంగా ఉండేలా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. పట్టణ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని లంక శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం లింబాద్రి, వైస్ చైర్‌పర్సన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి అనిల్, జవాన్లు ముజీబ్, నిజాం, నరేష్, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ లో రెప,రెపలాడిన మువ్వన్నెల జెండా..



వెల్గటూర్, ఆగస్టు 15, ప్రజాకలం ప్రతినిధి : వెల్గటూర్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల జండాలు రెప రెప లాడాయి. కాగా రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ శేఖర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకటప్రసాద్, మండల విద్యా వనరుల కార్యాలయం వద్ద ఎంఈఓ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద గోల్ల తిరుపతి, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం వద్ద గోలి రత్నాకర్, ఆదర్శ పాఠశాల వద్ద సందీప్ రాజ్, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారందరు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను కొనియాడారు.

## తెలంగాణ ఏర్పాటుతోనే రాష్ట్ర అభివృద్ధి

### - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, ఆగస్టు 15, ప్రజాకలం, ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వెల్గటూర్ లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సముపార్జనకోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చల్లూరి రాంచందర్ గౌడ్,




నాయకులు పత్తిపాక వెంకటేష్, రంగు తిరుపతి గౌడ్, మూగల సత్యం, కొప్పుల సురేష్, పొడేటి రవి గౌడ్, అనుమాల తిరుపతి, కొప్పుల విద్యాసాగర్, ఎర్రోళ్ల మహేష్, మెరుగు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



రుద్రంగి, ఆగస్టు 15, (ప్రజాకలం ప్రతినిధి) 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో వాడ వాడల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తాహశీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో పుష్పలత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో నట్రాజ్, పోలీస్టేషన్ పరిధిలో ఎస్ఐ మోతిరాం, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మన్ చెలుకల తిరుపతి, గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గండి నారాయణ, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు గసికంటి రాజు, ఆదర్శయూత్ సంఘ భవనంలో యూత్ అధ్యక్షుడు నాగులపెల్లి సంతోష్, హమాలీ సంఘం వద్ద అద్యక్షుడు అల్లూరి గణేష్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద వార్డు సభ్యురాలు శీలం స్వాతి మీనయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి కట్కూరి రమేష్, ప్రభుత్వ పాఠశాలలో ప్రదానోపద్యాయుడు సమ్మిరెడ్డి, కేరళ గ్లోబల్ హై స్కూల్లో ప్రిన్సిపాల్ లతిక జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వివిద పాఠశాలలకు చెందిన విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో ఆట పాటలతో ప్రదాన కూడలిలలో ర్యాలీ నిర్వహించారు.

ప్రజా కలం
ఆదివారం, ఆగస్టు 16, 2026

# కొత్త నినాదాలు

ఒకటిన్నర దశాబ్దం తర్వాత అమెరికా భారీ రాజకీయ కుదుపునకు లోనుకాబోతున్నదా? చాపకింద నీరులాగా డెమోక్రాట్లలో తమ ప్రాబల్యం పెంచుకుంటున్న డెమోక్రటిక్ సోషలిస్టులు అమెరికా రాజకీయ విధాన స్వరూపాలను పునర్నిర్వచించే బలమైన రాజకీయ శక్తిగా ఆవిర్భవించనున్నారా? డెమోక్రాట్ల ప్రైమరీస్ ఎన్నికలలో నమోదవుతున్న కొన్ని విజయాలు ఈ ప్రశ్నలు రేపుతున్నాయి. ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ సోషలిస్టులు గెలుస్తున్నారు. వారి గళం కొత్త నినాదాలను లేవనెత్తుతున్నది. ఆ స్వరాల సంఖ్య ప్రస్తుతానికి పరిమితమే కానీ, తమ వాదనల ద్వారా వారు సంప్రదాయ డెమోక్రాట్లలో కూడా మద్దతును కూడగట్టుకుంటున్నారు. మిషిగన్‌లో ప్రైమరీస్ ఎన్నికలలో అబ్దుల్ ఎల్ సయీద్ విజయం ఇందుకు తాజా ఉదాహరణ. డెమోక్రాట్ సోషలిస్ట్ అయిన సయీద్ అయిదుసార్లు కాంగ్రెస్ ఉమన్‌గా ఉన్న హేలీ స్టీవెన్స్‌ను స్వల్ప మెజారిటీతో ఓడించారు. డిస్ట్రిక్ట్ ప్రైమరీస్‌లో థాణేదార్‌ను డెమోక్రాట్ సోషలిస్టు డొనావన్ మెకిన్నీ ఓడించారు. అలాగే తాజా విజయాలు నమోదు చేసిన రషిదా త్లయిబ్, క్రిస్ గ్లిమర్ హిల్‌లు కూడా డెమోక్రటిక్ సోషలిస్టులే. ఈ విజయాలన్నీ డెమోక్రాట్లలో సోషలిస్టుల ఆధిపత్యం పెరుగుతోందన్న వాదనకు కొనసాగింపు మాత్రమే. న్యూయార్క్ సిటీ మేయర్ జొహ్రాన్ మందానీ వీరిలో ప్రముఖుడు. డెమోక్రాట్ సోషలిస్టుల భావజాలంతో కూడిన ప్రకటనలతో తరచూ వార్తల్లో నిలుస్తున్న వ్యక్తి కూడా. అమెరికాను మరింత సోషలిజం వైపు తీసుకెళ్లాలనే వాదన డెమోక్రాట్లలో పెరుగుతోంది. ప్రైవేట్ హెల్త్ కేర్ రంగాన్ని సమూలంగా తొలగించడం, పోలీసులకు నిధులను తగ్గించడం వంటివి వీరు ప్రధానంగా తెరమీదకు తెస్తున్నారు. సొంత ఇంటి కల కోసం తాకట్టులు పెట్టాల్సిన పరిస్థితి ఉండదనే ప్రజాకర్షక ప్రకటనలతో వీరు ముందుకు వస్తున్నారు. అంతేకాదు, సెనేట్, ప్రెసిడెన్సీ, సుప్రీంకోర్టు వ్యవస్థలలో కూడా భారీ మార్పులు రావాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. సాధారణంగా అమెరికాలో రాజకీయ నాయకుల మాటలు, ప్రకటనలు, వాగ్దానాలు రెండు రకాలు. ప్రజల్లోంచి ఎన్నికవడానికి పార్టీ అభ్యర్థిగా వచ్చినప్పుడు ఒకరకమైన వాగ్దానాలు ఉంటాయి. పార్టీ అభ్యర్థిగా ఎంపికవడానికి ప్రైమరీస్ ఎన్నికల్లో పోటీచేసినప్పుడు ఆ మాటలు మరో రకంగా ఉంటాయి. సాధారణ ఎన్నికలంటే అన్ని వర్గాల, భిన్న ఆలోచనా ధోరణులకు చెందిన ప్రజల ఓట్లను రాబట్టేలా మాటలు ఉండాలి. కానీ ప్రైమరీస్ అలా కాదు. ప్రైమరీస్ ఎన్నికల్లో తమ పార్టీ కార్యకర్తలను ఆకట్టుకోవడమే ప్రధానం. పార్టీలో ఇంచుమించుగా తమ భావజాలానికి చెందినవారే కార్యకర్తలుగా ఉంటారు. కాబట్టి సారూప్యత ఉన్న తమ భావజాలంలోనే, కొన్ని అతివాద ధోరణులను ప్రదర్శించడం ద్వారా వారిని ఆకట్టుకోవాలి. డెమోక్రాట్ సోషలిస్టులు చేస్తున్నది అదే. 'మరింత సోషలిజం-- మరింత సమానత్వం' దిశగా తమ ఎజెండాను ప్రాజెక్ట్ చేస్తూ డెమోక్రాట్ పార్టీ ప్రైమరీస్‌లో వీరు నెగ్గుతున్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో సమూల మార్పులు తేవడం, పని అవసరం తక్కువ చేయడం, జరిమానాలు, అప్పులు, తాకట్టులు లేని సమాజం, అందరికీ సమానమైన– ప్రభుత్వపరమైన ఆరోగ్యభద్రత లాంటివి వీరి ఎజెండా అంశాలు. డెమోక్రాటిక్ సోషలిస్టులు వ్యాప్తిచేస్తున్న భావజాలంలో, యుద్ధాలు లేని సమాజం, జాతి లింగ వివక్షలను రూపుమాపడం వంటివీ ఉన్నాయి. ఇరాన్, క్యూబా, వెనెజువెలా వంటి దేశాలతో ఆంక్షలు లేని, నియంత్రణలు లేని సంబంధ బాంధవ్యాలు కావాలనే డిమాండ్ కూడా ఉంది. ఈ పరిణామాలను విశ్లేషకులు బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న రోజుల్లో రిపబ్లికన్ పార్టీలో మొదలైన టీపార్టీ ఉద్యమంతో పోలుస్తున్నారు. అప్పట్లో ఒబామా పాలన నాటి హెల్త్ కేర్ సంస్కరణలు, ప్రభుత్వ వ్యయాలు, పన్నుల విధానాలను కొందరు కన్జర్వేటివ్ నాయకులు వ్యతిరేకించారు. వారు నిరసనలతో ఆగలేదు. తమ బలమైన వ్యతిరేకతతో ఏకీభవించే వారినే రిపబ్లికన్ ప్రైమరీస్‌లో పోటీచేయించారు. ఆ పార్టీలో అప్పటికే గుర్తింపు పొందిన అభ్యర్థి కంటే, మరింత కన్జర్వేటివ్ ఆలోచనలున్న అభ్యర్థులకే ఈ టీపార్టీ ఉద్యమకారుల అండ లభించింది. 'డెమోక్రాట్లను ఓడించడం మాత్రమే కాదు, రిపబ్లికన్ పార్టీ గమనాన్ని కూడా మరింత కన్జర్వేటివ్‌గా పునర్నిర్దేశిస్తాం' అన్నట్టుగా వారి ధోరణి సాగింది. వీరు 63 సీట్లు గెలిచి రిపబ్లికన్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ నియంత్రణ మొత్తాన్ని తమ చేతుల్లోకి తీసుకున్నారు. సెనేట్‌లో 6 సీట్లు గెలిచినా మెజారిటీ దక్కలేదు. అప్పటివరకు ఉదారవాద– కన్జర్వేటివ్ భావజాలాల మిశ్రమంగా ఉన్న రిపబ్లికన్ పార్టీ ఎక్కువ కన్జర్వేటివ్‌గా మారింది. టీపార్టీ ఉద్యమం ద్వారా బలపడిన కన్జర్వేటివ్ వాదులు రిపబ్లికన్ పార్టీలో క్రమంగా ఆధిపత్యం సాధించిన తీరు, ఇప్పటి డెమోక్రటిక్ పార్టీలో సోషలిస్టుల ప్రాబల్యం పెరుగుతుండడానికి దగ్గరగా ఉంది. ఈ క్రమంలో డెమోక్రటిక్ పార్టీ అతివాద సోషలిస్టుల చేతిలోకి పూర్తిగా వెళ్లిపోతే గనుక, అమెరికా భవిష్యత్ రాజకీయ విధానాల్లోనే భారీ కుదుపు వచ్చినా ఆశ్చర్యం లేదు. ఈ సోషలిస్టు ఎజెండాను అమెరికా పౌరసమాజం ఎలా స్వీకరిస్తుందో చూడాలి.

## మెట్‌పల్లి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఎందరో మహాత్ముల ప్రాణత్యాగమే దేశానికి స్వాతంత్ర్యం**

**టీయూడబ్ల్యూజే-ఐజేయూ అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ బూరం సంజీవ్... మహమ్మద్ అజీమ్**







మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం) ఎందరో మహాత్ములు,స్వాతంత్ర్య సమరయోధులు చేసిన ప్రాణత్యాగాల ఫలితమే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని టీయూడబ్ల్యూజే-ఐజేయూ అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు పేర్కొన్నారు. మెట్పల్లి ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వారు జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి పోరాట స్ఫూర్తి, దేశభక్తి, ప్రజాస్వామ్య విలువలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, గౌరవం లభించేలా సమాజ నిర్మాణానికి కృషి చేయడమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహాత్ముల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమగ్రత, ఐక్యత, శాంతి, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీశ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం.డి. సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్, యానం రాకేశ్, రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేశ్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేశ్, సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేశ్, శశికుమార్, అమ్ముల ప్రవీణ్, సమీర్ అలీ, తెలుకంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులను అణిచివేయడమే బిజెపి లక్ష్యం

**- ఉత్తరాఖండ్ ఘటనపై మోదీ అమిత్ షా క్షమాపణ చెప్పాలి..**

**- బిజెపిలో ఉన్న దళితులు బయటికి రావాలి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం) మతోన్మాద బిజెపి పార్టీ దేశంలోని దళితులను అణిచివేయాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే మదనపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ఉత్తరాఖండ్ పర్యటనలో భాగంగా బహిరంగ సభ అనంతరం బిజెపి దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ నాయకులు బహిరంగ సభ స్థలాన్ని గంగాజలంతో చేయడానికి శుద్ధి చేయడాన్ని మంత్రి తప్పు పట్టారు. దేశంలో ని దళితులను అణిచివేయడం లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న మల్లికార్జున ఖర్గే సంఘటన పై ఇప్పటివరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందించ లేదని ఎందుకు బాధ్యులైన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మంత్రి ప్రశ్నించారు. అట్టడుగు వర్గాల విషయంలో గతంలో అనేక సందర్భాల్లో బిజెపి ప్రభుత్వం ధోరణి అర్థమైందని మంత్రి అన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉన్న అమిత్ షా పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏకవచనంతో సంబోధించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ గుర్తు చేశారు. ఉత్తరాఖండ్ సంఘటనపై హోం శాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. విచారణ జరిపించి బాధ్యులైన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మంత్రి డిమాండ్ చేశారు.బహిరంగ సభ స్థలాన్ని శుద్ధి చేసిన సంఘటనపై కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ నిజామాబాద్ ఎంపీ అరవింద్ లు స్పందించాలని మంత్రి డిమాండ్ చేశారు. దళితులకు వ్యతిరేకంగా ఉన్న బిజెపి పార్టీకి బుద్ధి రావాలంటే బీజేపీ పార్టీలో ఉంది దళిత నాయకులు బయటకి రావాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై మోడీ బొమ్మ ముద్రించాలని బిజెపి చేస్తున్న డిమాండ్ పై మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల కోట్ల రూపాయల పన్నులు జిఎస్టి రూపంలో చెల్లిస్తుందని కేంద్ర ప్రభుత్వ పథకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం అధిక పన్నుల చెల్లించినప్పటికీ ఆ పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదని ఆంధ్రాకు అధిక నిధులు మంజూరు చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కోట్లాదిమంది దళిత బహుజనులను మోడీ ప్రభుత్వం అవమానించింది అన్నారు. ఉత్తరాఖండ్ సంఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని 70 లక్షల మంది దళితులను అవమానించినట్లు ఉందని ఎందుకు బాధ్యులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## ఏయంసిలో ఘనంగా

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అధ్యక్షులు కూన గోవర్ధన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మార్కెట్ కమిటీ అధ్యక్షులు కూన గోవర్ధన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, వ్యాపారస్తులు గుంటుకు విష్ణు, పుల్లూరి నవీన్ కుమార్, కోట గంగాధర్, సుతారి చిన్న అంజయ్య, ఎలిమీ శంకరయ్య, తాటికొండ వినోద్, హమాలీలు, చాటా, దడువాయి కార్మికులు, కాంగ్రెస్ పార్టీ మాజీ టౌన్ ప్రెసిడెంట్ కుతుబ్ పాషా, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 16 (ప్రజాకలం) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బర్కత్ పురా ప్రాంతంలో జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.బర్కత్ పురా కాలనీ యూత్ అధ్యక్షులు ఎం.డి. తమీమ్స్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మదీనా మస్జిద్ ఇమామ్, మన్నా చర్చ్ పాస్టర్‌తో పాటు హిందూ సోదరులు, ఇతర మతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్ని మతాల వారు కలిసి జాతీయ పతాకానికి గౌరవ వందనం ద్వారా దేశంలోని భిన్నత్వంలో ఏకత్వం అనే స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా తెలంగాణలోని గంగా–జమునా తహజీబ్ సంప్రదాయానికి ప్రతీకగా సోదరభావంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దేశ ఐక్యత, సౌభ్రాతృత్వం, సామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి కంతి మోహన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం ఆగస్టు 15 (ప్రజా కలం ప్రతినిధి ) 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తెలంగాణ జన సమితిపార్టీకార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.తెజస కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జి శ్రీ కంతి ల్యాద మోహన్ రెడ్డి పతాకావిష్కరణ చేయగా ఈ కార్యక్రమానికి పార్టి కార్యకర్తలు నాయకులు ,పుర ప్రముఖులు పాల్గొన్నారు.అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలను అంబరాన్నంటించారు. జండా వందన కార్యక్రమానికి నాయకులు చింతకుంట శంకర్, బాధనకుర్తి భూమన్న,కాట దశరత్ రెడ్డి,ఏశాల గంగారెడ్డి,కంతి రమేష్,రెబ్బటి మల్లయ్య యాదవ్,దొనికెని భూమా గంగారాం,కళాల ప్రవీణ్ ముదిరాజ్ ,కంతి సంజీవ్,జిల్లా శ్రీనివాస్,తిమ్మని సురేష్,కనక గంగాధర్,,నాచుపల్లి తిరుపతి,ల్యాడ రాజా రెడ్డి,రాజాగౌడ్,అల్లాడి మణిదీప్,చిట్యాల రాజేందర్,గడ్డం మహేష్, బాస లీడర్ శీను, ఒద్దె రాజేందర్,గజ్జ రాజేందర్,మేడి నగేష్,కిషోర్ గౌడ్,అహ్మద్ హుస్సేన్,సిరాజ్,మహమ్మద్ రిజ్వాన్,పోలకొండ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మద్దుల**

**ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరాలి**

ఎండపల్లి, ఆగస్టు 15 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో రాజారాం పల్లి లో గల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో 80 వ స్వాతంత్రదినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మద్దుల గోపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలందరికీ 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మద్దుల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్రం అని, ప్రజలందరూ వందే మాతర గీతాన్ని, భారత రాజ్యాంగాన్ని. చట్ట సభల ను గౌరవించాలని వారు పేర్కొన్నారు. యువత దేశభక్తిని పెంపొందించు కోవాలని తమ స్వప్నాలను సహకారం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలి, విద్యార్థులు, చదువు తో పాటు, క్రీడలను ఆదరించాలని, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరే విధంగా పార్టీ నాయకులు, కార్య కర్తలు, కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



# సైనికుడికి ఘన సన్మానం..



వెల్గటూర్, ఆగస్టు 15, ప్రజాకలం, ప్రతినిధి :జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన చింతల వెంకటేష్ అనే సైనికుడిని స్తంభంపల్లిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. చింతల వెంకటేష్ దేశ రక్షణ లో భాగంగా సైనికుడిగా తన వంతు సేవలను అందిస్తున్నాడు. జమ్మూ కాశ్మీర్ లో జరిగిన కాల్పు లల్లో అతని కాలుకి బుల్లెట్ గాయం అయినా భయపడకుండా దేశం తరఫున యుద్ధాన్ని కొనసాగించాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపల్లి రాజయ్య, ఉపసర్పంచ్ యాగండ్ల గంగరాజం , వార్డ్ సభ్యులు శేరి గణేష్, పాదం అంజలి-దుబ్బస్వామి, కమలాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బంద్ర మౌనిక, కారొబార్ జక్కుల నరేష్,నాయకులు హరి ప్రశాంత్, కాశ సురేందర్, వుంజలి పవన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## వరల్డ్ ఇంగ్లీష్ మ్యాగజిన్ ను ప్రారంభించిన ప్రదానోపద్యాయులు



రుద్రంగి, ఆగష్టు 15, (ప్రజాకలంప్రతినిధి) జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన మై వరల్డ్ ఇంగ్లీష్ మ్యాగజిన్ ను స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ మనోహర్ ఆవిష్కరించారు. గత సంవత్సరం సైతం విద్యార్థులు రెండు మ్యాగజైన్స్ స్వయంగా రూపొందించారు. పాఠశాల ఇంగ్లీష్ లాంగ్వేజ్ క్లబ్ జనరల్ సెక్రటరీ అనూహ్య, కోఆర్డినేటర్ గాయత్రి ఆధ్వర్యంలో ఈ మ్యాగజైన్ రూపొందించారు. ఈఎల్సీ విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్య అభివృద్ధికి ఇటువంటి మేగజిన్స్ ఎంతో ఉపయోగపడతాయని, ఆంగ్లభాష ఉపాధ్యాయుడు నల్ల సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గండి తిరుపతి పాక్స్ మాజీ చైర్మన్ గంగాధర్, విఠలాచార్య మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్లుల్ల గ్రామపంచాయతీలో 80వ స్వతంత్ర దినోత్సవం ఘనంగా జెండా ఆవిష్కరణ



మెట్ పల్లి రూరల్, ఆగస్టు 15:(ప్రజా కలం);

అగస్టు 15,2026న భారతదేశం 80వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వెల్లుల్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శేఖర్, పంచాయతీ సెక్రెటరీ నారాయణ, గ్రామ పంచాయతీ అధికారులు (జీపీఒలు) నాగరాణి, రాజేశం, వార్డు సభ్యులు, సప్పాయి సిబ్బంది, గ్రామ యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. స్థానిక పంచాయతీ అధికారులు మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం కేవలం జెండా ఎగరేయడం మాత్రమే కాదు, దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి పాత్రను గుర్తుచేసుకునే రోజు అని అన్నారు. ఈ కార్యక్రమం చివరలో దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు

## జావిద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

### మాల్టాలో ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జావిద్



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం) జగిత్యాల పట్టణంలోని ఇస్లాంపురకు చెందిన యువకుడు జావిద్ ఉపాధి నిమిత్తం యూరప్‌లోని మాల్టా దేశానికి వెళ్లి అక్కడ జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జావిద్ పార్థివదేహాన్ని శనివారం జగిత్యాలలోని ఇస్లాంపురలో ఉన్న వారి స్వగృహానికి తీసుకురావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.విషయం తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జావిద్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

## - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి

పెద్దపల్లి,ఆగస్టు 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని గుజ్జుల క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన అసంఖ్యాక అమరవీరులు,స్వాతంత్ర్య సమరయోధులకు వినమ్రంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గుజ్జుల, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రతి రంగంలోనూ అద్భుతమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు.ఐటీ, సెమీకండక్టర్లు,మౌలిక వసతులు,అంతరిక్ష రంగం నుంచి రక్షణ ఉత్పత్తుల తయారీ వరకు దేశం అపూర్వమైన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందని,వివిధ కార్యక్రమాల ద్వారా యువతను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.విప్లవ వీరుల దేశభక్తిని ఆదర్శంగా తీసుకుని యువత దేశ నిర్మాణానికి



అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చిన ఆయన, విభజనాత్మక మరియు మతతత్వ రాజకీయాల ద్వారా దేశ ఐక్యతను బలహీనపరచాలని చూసే శక్తులను తీవ్రంగా ఖండించారు.భారతదేశ ఐక్యత, సార్వభౌమత్వం,జాతీయ స్వాభిమానంపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని స్పష్టం చేసిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్లె సదానందం, సిలివేరి ఓదేలు,ఠాకూర్ రామ్ సింగ్,భూషణ వేణి శ్రీనివాస్,ఎల్లంకి ప్రకాష్,వెల్లంపల్లి శ్రీనివాసరావు,పరుస సమ్మయ్య,బండ కరుణాకర్,నూనేటి వెంకటేష్ తోపాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ నాణ్యమైన సన్నబియ్యం

## - ప్రభుత్వ విప్ విజయరమణారావు

## - కులాంతర వివాహ జంటలకు రూ. 2.50 లక్షల ఆర్థిక సహాయం అందజేత

## - క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




పెద్దపల్లి,ఆగస్టు15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తోందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి అర్హులైన పేదలందరికీ హోలోగ్రామ్,క్యూ ఆర్ కోడ్‌తో కూడిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రభుత్వ విప్ విజయరమణా రావు వివరిస్తూ,పెద్దపల్లి జిల్లాలో మొత్తం 2 లక్షల 46 వేల 157 కుటుంబాలకు అత్యాధునిక హంగులతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తుండగా,అర్హులైన నిరుపేదల కోసం అదనంగా మరో 30 వేలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.గడిచిన కాలంలో ఎదురైన ఇబ్బందులను తొలగిస్తూ,సులభంగా వెంట తీసుకెళ్లేలా ఈ కొత్త కార్డులను రూపొందించినట్లు తెలిపారు.ఇదే వేదికగా పేదల ఆహార భద్రతపై మాట్లాడిన ప్రభుత్వ విప్, దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా మార్కెట్‌లో కిలో సుమారు రూ.60 విలువ చేసే అత్యంత నాణ్యమైన సన్నబియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోందని స్పష్టం చేశారు.అయితే,ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో అమలు చేస్తున్న ఈ సన్నబియ్యం పథకం దుర్వినియోగం కాకుండా,ఎవరూ బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా లబ్ధిదారులు మరియు ప్రజలందరూ బాధ్యతాయుతంగా సహకరించాలని పిలుపునిచ్చారు.అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం స్థానిక రైతుల నుంచే ఈ సన్నధాన్యాన్ని సేకరించి,క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తోందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది రూపాయల బోనస్ చెల్లింపులు జరుగుతుండగా,కేవలం పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోనే సుమారు రూ.60 కోట్ల బోనస్ నేరుగా రైతుల ఖాతాలకు చేరిందని,ఇక్కడ ఉత్పత్తి అవుతున్న నాణ్యమైన సన్నబియ్యం సిరిసిల్ల, ల్మంచిర్యాల తదితర జిల్లాలకు కూడా సరఫరా అవుతోందని వివరించారు.ఈ కార్యక్రమం ముగింపులో సమాజంలో కుల వ్యవస్థను రూపుమాపుతూ మార్పునకు ప్రతీకగా నిలిచిన 116 కులాంతర వివాహ జంటలను ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ప్రోత్సాహకంగా ప్రతి జంటకు రూ.2.50 లక్షల చొప్పున అందజేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను ప్రభుత్వ విప్ స్వయంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీరాములు,పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల మేనేజర్ శ్రీకాంత్,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్,వివిధ మండలాల తాసిల్దార్లు,ఇతర శాఖల ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్పీ అశోక్ కుమార్

## - ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలు

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం)

ఆగస్టు 15 : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంత విభేదాలు లేకుండా దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోలీస్ అధికారులు సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, జాతి సమగ్రతకు నిరంతరం పాటుపడాలని సూచించారు. వేడుకల్లో భాగంగా పరేడ్ మైదానంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లు, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శాంతిభద్రతల పరిరక్షణలో వినియోగించే అధునాతన సాంకేతిక సాధనాలు, సైబర్ క్రైమ్ విభాగం, షీ టీమ్స్, ఫింగర్ ప్రింట్ బ్యూరో, కమ్యూనికేషన్ వ్యవస్థ, బాంబ్ డిస్పోజల్ బృందం, ఆయుధాల గ్యాలరీ పనితీరును ప్రజలకు వివరిస్తూ ఏర్పాటు చేసిన ప్రదర్శనలు అందరి ప్రశంసలు





పొందాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రవికుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీనివాస్, కరుణాకర్, రాజ్ కుమార్, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి అజారుద్దీన్ ను కలసిన ఎస్పీ



జగిత్యాల్ ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా కలం) 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు జగిత్యాల జిల్లాకు విచ్చేసిన మైనారిటీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మంత్రి కి పూల మొక్కని అందజేసి స్వాగతం పలికారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్



ఎండపల్లి, ఆగస్టు 15 : ( ప్రజా కలం ప్రతినిధి )

మండలం లోని తహసిల్దార్ కార్యాలయం లో జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, అలాగే ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీవో దొండ కృపాకర్, రాజారాంపల్లి వివేకానంద విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై పులిచేర్ల ఉదయ్ కుమార్, ఐజేయు మండల కార్యాలయం లో జాతీయ జెండా ను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లాల కుమార్, జాతీయ జెండా ను ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు పార్టీల కార్యాలయాల లో పలు పార్టీల మండల అధ్యక్షులు జాతీయ అజెండా ను ఆవి ష్కరించారు. మండలం లోని పలు గ్రామ పంచాయతీల లో పలు గ్రామాల సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అన్ని సంఘాలు 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ అన్వేష్, కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మల్లాపూర్, ఆగస్టు 15 (ప్రజా కలం ప్రతినిధి ): మల్లాపూర్ మండల కేంద్రంలోని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రెస్ క్లబ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ పతాకానికి వందనం చేశారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నిమిషకవి రాజేష్, మండల ఉపాధ్యక్షుడు సభావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు వాసం మధుకర్, సింగిరెడ్డి అశోక్ రెడ్డి, బద్దం రాంచంధర్ రెడ్డి, పెంబి మహేందర్‌తో పాటు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగఫలమే మనకు స్వాతంత్ర్యం

## - ప్రెస్ క్లబ్ అధ్యక్షలు నారాయణ దాస్ అశోక్

## - ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్

## - ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి,ఆగస్టు15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మనకు స్వాతంత్ర్యం రావడానికి లక్షలాది మంది పోరాటం,వేలాది మంది ప్రాణ త్యాగాలు కారణమని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు నారాయణ దాస్ అశోక్,పోగుల విజయ్ కుమార్ అన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం కుల,మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే జాతీయ పండుగ అని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను,భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ కృషిని,రాజ్యాంగ విశిష్టతను వివరించారు.దేశం కోసం అమరులైన వారి త్యాగాలను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పాత్రికేయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో గౌరవ అధ్యక్షులు చింతకింది చంద్రమౌళి,కోశాధికారి వీరమల్ల విద్యాసాగర్ రావు,ప్రెస్ క్లబ్ సభ్యులు ముత్యాల కృష్ణమూర్తి,శ్రీరాముల సురేష్,ఈదునూరి జైపాల్,బోనాల నాగరాజు,కొలిపాక కృష్ణ,రావుల చంద్రమౌళి,ఉప్పు శ్రీనాథ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## భోపాల్‌లో వీర జవాన్లకు దాసరి ఉష నివాళి

పెద్దపల్లి,ఆగస్టు15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ల త్యాగాలు చిరస్మరణీయమని, వారు చూపిన త్యాగనిరతిని దేశం ఎప్పటికీ మరువదని పెద్దపల్లి బీఆర్ఎస్ నాయకురాలు,జిల్లా బీసీ జేఏసీ చైర్‌పర్సన్ దాసరి ఉష పేర్కొన్నారు. శనివారం దేశం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ,మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో సైనిక అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహించిన ప్రత్యేక నివాళి కార్యక్రమం అత్యంత స్ఫూర్తిదాయకంగా నిలిచింది. భోపాల్‌లోని ప్రసిద్ధ ఎస్ఎస్‌బి అకాడమీ ప్రాంగణంలో ఉన్న వీర జవాన్ల స్మారక చిహ్నం వద్ద జిల్లాబీసీ జేఏసీ చైర్‌పర్సన్ దాసరి ఉష ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ,దేశ రక్షణ కోసం ఎంతోమంది సైనికులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని,వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విశ్రాంత సైనికాధికారులు పాల్గొని వీరుల స్మృతికి ఘన నివాళులు అర్పించారు.



## బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం)

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి, జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు.

## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాటరాయుళ్ల అరెస్ట్..



ఇబ్రహీంపట్నం ఆగస్టు 15( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని డబ్బా గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఈరోజు సాయంత్రం సుమారుగా 8 గంటల ప్రాంతంలో ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తన సిబ్బందితో యుక్తంగా అట్టి పేకాట స్థావరంపై దాడి చేయగా డబ్బా,వర్షకొండ,అమ్మక్కపేట మెట్పల్లి ప్రాంతాలకు చెందిన ఏడుగురు వ్యక్తుల వద్ద 8300/- రూపాయల నగదు మరియు పేకముక్కలను సీజ్ చేసి 7 గురు వ్యక్తులపై కేసు నమోదు చేయనైనది ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నాగర్‌కర్నూల్ ఆగస్టు 15 ప్రజా కలం( ప్రతినిధి): నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో కీలకమని అన్నారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములై ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం కూచుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి స్వయంగా దివ్యాంగులకు ట్రైసైకిళ్లను అందజేశారు. దివ్యాంగుల సంక్షేమానికి కూచుకుళ్ల ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్‌బాదం రమేష్, టౌన్ ప్రెసిడెం ట్ జక్కా రాజు పాల్గొన్నారు. కౌన్సిలర్లు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



### ప్రతిష్టాత్మక పోలీస్ పతకాలు సాధించిన 10 మంది సిబ్బందిని

## అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం)ఆగస్టు 15: విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక సేవ, ఉత్తమ సేవ పోలీస్ పతకాలకు ఎంపికైన 10 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఘనంగా అభినందించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పతకాలకు ఎంపికైన అధికారులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలవగా, వారికి పతకాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసే అధికారులకు ఇలాంటి గుర్తింపు దక్కడం జిల్లా పోలీస్ విభాగానికి ఎంతో గర్వకారణమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమించే సిబ్బందికి ప్రభుత్వం, సమాజం నుంచి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయని అన్నారు. ఈ అవార్డులు కేవలం వ్యక్తిగతమైనవి మాత్రమే కాకుండా, మొత్తం జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచుతాయని తెలిపారు. పతకాలు సాధించిన వారు మరింత స్ఫూర్తితో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రవికుమార్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి స్వేచ్ఛ వెనుక ఎన్నో త్యాగాలు, పోరాటాలు

### - దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు బాధ్యతతో భాగస్వామి కావాలి
### - మూడు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 15 (ప్రజాకలం):

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లాలోని మూడు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, అనంతరం జెడ్పీ కార్యాలయంలో జిల్లా ప్రత్యేక అధికారి హోదాలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల అపారమైన త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నో కష్టాలు, అవరోధాలను ఎదుర్కొని దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల పోరాట ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కేవలం హక్కులను అనుభవించడమే కాకుండా, బాధ్యతలను నిర్వర్తించాల్సిన కర్తవ్యాన్ని కూడా మనపై ఉంచిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో సేవలందించాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని సూచించారు. ప్రతి పౌరుడు తన విధులను నిజాయితీగా



నిర్వర్తిస్తూ దేశ ప్రగతిలో భాగస్వామి కావాలని కోరారు. ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగాలని, స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాకలం):

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ధరూర్ క్యాంపు లోని ఐజేయు జిల్లా యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ఉత్సవాల్లో జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం లభించిందని, స్వాతంత్ర ఫలాలను సామాన్యులకు అందజేయడంతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర వహిస్తున్న జర్నలిస్టులు ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం శోచనీయమన్నారు. పార్టీలు మారినా... నేతలు మారినా.. ప్రజా ప్రతినిధులు మారినా... జర్నలిస్టుల తలరాతలు మాత్రం మారడం లేదన్నారు. రెండేళ్ల క్రితం ఇళ్ల స్థలాల కోసం నెల రోజులపాటు నిరాహార దీక్ష,నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆ సమయంలో అన్ని పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు తమకు సంఘీభావం తెలిపి త్వరలోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీ నెరవేరకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, టీవీ సూర్యం, జిల్లా యూనియన్ నాయకులు సిరిసిల్ల వేణు, హరికృష్ణ, హైదర్ అలీ, చింత నరేష్, చంద్రశేఖర్, రాజకుమార్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాజేందర్ రెడ్డి, శశిధర్ సీనియర్ పాత్రికేయులు వేణు గోపాల్, మదన్మోహన్, బండ స్వామి, ప్రదీప్, జహీర్, సత్యం, లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, వంశీ, హనుమంతు పటేల్, శ్రీధర్ రావు, రాజిరెడ్డి, లక్ష్మణ్,మోసిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మరిపెడ ఆగస్టు 15 ప్రజా కలం (ప్రతినిధి): మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ లఖావత్ రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుండెపూడి గ్రామ సర్పంచ్ లఖావత్ రవి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో కీలకమని, యువత దేశ అభివృద్ధిలో చురుకైన భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎంతోమంది దేశం కోసం ప్రాణాలు అర్పిస్తే మనకు స్వాతంత్రం వచ్చింది అలాంటి అమరవీరుల బాటలో నడవాలి అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సహకరించిన



గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి సహకరించిన యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ ఉప్పిరెడ్డి మాజీ ఎంపిటిసి పులుసు రజిత చిరంజీవి వార్డు మెంబర్లు ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## ఆనందంగా సాగిన తిరుగు ప్రయాణంలో విషాదం

### -గంగ స్నానం చేసి వస్తుండగా లారీ ఢీ..
### తల్లి,కుమారుడికి తీవ్ర గాయాలు



పెద్దపల్లి,ఆగస్టు15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) గంగ స్నానానికి వెళ్లి కుటుంబంతో ఆనందంగా ఇంటికి తిరుగు ప్రయాణమైన వేళ ఊహించని ప్రమాదం ఆ కుటుంబాన్ని విషాదంలోకి నెట్టింది. పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్ టోల్‌గేట్ దాటిన అనంతరం వెనుక నుంచి దూసుకొచ్చిన లారీ మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో తల్లి,కుమారుడు తీవ్రంగా గాయపడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామానికి చెందిన పినాక్షి సతీష్ తన భార్య స్వప్న,కుమారుడు విక్కీతో కలిసి మోటార్ సైకిల్‌పై గోదావరిఖనికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో బసంత్‌నగర్ టోల్‌గేట్ దాటిన తర్వాత వెనుక నుంచి వచ్చిన లారీ మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్‌సైకిల్ వెనుక కూర్చున్న స్వప్న,ఆమె కుమారుడు విక్కీ తీవ్రంగా గాయపడ్డారు. స్వప్న కుడికాలు తీవ్రంగా నజ్జునుజ్జు కాగా, విక్కీ కాళ్లు,చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానిక యువకులు వెంటనే స్పందించి హెచ్‌కేఆర్ టోల్‌గేట్ అంబులెన్స్‌ను రప్పించారు. క్షతగాత్రులను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందడిలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకోవడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదకరంగా మారిన ఈ ప్రాంతంలో వాహనాల వేగ నియంత్రణకు,భద్రతా చర్యలకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### దేశ స్వాతంత్ర్య ఆశయ సాధనకు

## ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### – రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా
### – ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి,ఆగస్టు15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని,వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాయుధ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని,ప్రజలు–పోలీసులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగితే మరింత సురక్షితమైన, ప్రశాంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి సీపీ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కె.శ్రీనివాస్,గోదావరిఖని ఏసీపీ రమేష్,వివిధ విభాగాల ఏసీపీలు,సీఐలు, ఎస్ఐలు,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు,సూపరింటెండెంట్లు,ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి టాపర్స్‌కు ఎమ్మెల్యే కూచికుళ్ల రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు



నాగర్ కర్నూల్ ఆగస్టు 15 ప్రజా కలం( ప్రతినిధి): క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం శనివారం నాడు జిల్లా కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల నందు నాగర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కూచి కుళ్ళ రాజేష్ రెడ్డి గారు పాల్గొని జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మండల టాపర్స్‌తో పాటు మండలంలోని అన్ని పాఠశాలల టాపర్స్‌కు నగదు పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ఇలాంటి ప్రతిభా పురస్కారాలు అందించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి ఎంతో ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు మరింత కృషి చేసి తమ ప్రతిభతో గుర్తింపు పొందాలని ఆయన సూచించారు. ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయులు, నిర్వాహకులు అందరికీ ఆయన అభినందనలు తెలిపారు. అలాగే క్లాస్ మేట్ క్లబ్‌తో పాటు ఇతర సంస్థలు నిర్వహించే విద్యా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్లాస్ మేట్ క్లబ్ ఫౌండర్ వాసా రాఘవేందర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహిస్తున్న ప్రతిరోజు కార్యక్రమంలో భాగంగా 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గత 17 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ 100 మందికి పైగా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా 365 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి అందరి సహకారం అవసరమని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వై. పరమేశ్వర్, జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి,

## జిల్లా కలెక్టరేట్లో అట్టహాసంగా
# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నిర్మల్ ఆగస్టు15 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతాలపన, జాతీయ గేయాలపన చేశారు. అంతకుముందు కలెక్టర్ కు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు కానిస్టేబుల్ అమర్‌నాథ్‌కు ప్రశంసా పత్రం: విభాగాధిపతులు, నాయకుల అభినందనలు



తానూర్,ఆగస్టు 15(ప్రజా కలం):స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తానూర్ మండలం బొంద్రేట్ గ్రామానికి చెందిన సివిల్ కానిస్టేబుల్ సిందే అమర్‌నాథ్ విశిష్ట ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు, ముధోల్ పోలీస్ స్టేషన్‌లో విధి నిర్వహణలో చూపిన ప్రతిభకుగాను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా,బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డిల చేతుల మీదుగా ఆయనకు ఈ అవార్డును అందజేశారు,ఈ సందర్భంగా అమర్‌నాథ్‌ను బొంద్రేట్ గ్రామస్తులతో పాటు బీజేపీ నాయకుడు నాగేందర్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు, గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# తల్లాడ వాలీబాల్ మినీ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు పంపిణీ..



తల్లాడ ఆగస్టు 15 ప్రజా కలం న్యూస్ తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని క్రీడాకారులకు శనివారం మినీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. సీనియర్ వాలీబాల్ ప్లేయర్ చల్లా వెంకట్, చల్లా గోపయ్య, కోచ్ నాగరాజు చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందించారు. ఉత్కంఠ భరితంగా జరిగిన పోటీల్లో అక్షయ టీం ప్రథమం, ఉపేంద్ర టీం ద్వితీయ, భార్గవ్ టీం తృతీయ స్థానం సాధించారు. అనంతరం సీనియర్ వాలీబాల్ ప్లేయర్స్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలతోపాటు చదువుల్లో కూడా రాణించాలని సూచించారు. ఓటమితో కృంగిపోకుండా మరలా గెలిచేందుకు కసరత్తులు చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ అవార్డు దాత పెరిక అయ్యప్ప, గుంటుపల్లి భానుసాయి, వాలీబార్ ప్లేయర్స్ తల్లాడ మండల అధ్యక్షులు ధారావత్ కృష్ణ, షేక్. మెహరాజు, ముస్తఫా, స్థానిక పెద్దలు సంఘసాని శ్రీనివాసరావు, ఖమ్మంపాటి ఇశ్రాయేలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు

హనుమకొండ /న్యూ శాయంపేట ఆగస్టు 15 ప్రజా కలం ప్రతినిధి
80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 31వ డివిజన్‌లోని వారి క్యాంప్ కార్యాలయం లో తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మామిండ్ల రాజు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు,వారి సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ,ప్రజల సంక్షేమం కోసం మరింత బాధ్యతతో పనిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, అభిమానులు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ గీతాలతో, నినాదాలతో వాతావరణాన్ని జాతీయ భావంతో నింపారు.



## నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా
# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన భైంసా ఏఎస్పీ సాయి కిరణ్



నిర్మల్ ఆగస్టు15 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)
80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ భావం, దేశభక్తి ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అంతకు ముందు జిల్లా పోలీసు కార్యాలయంలో, ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో పోలీసు అధికారులు, సిబ్బంది జాతీయ జెండా ను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఏఎస్పీ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న సురక్షితమైన, శాంతియుతమైన, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. పోలీసు శాఖ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళలు మరియు బాలల భద్రత, నేరాల నివారణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు ప్రధాన బలమని, ఆ విశ్వాసాన్ని మరింత పెంచేలా ప్రతి పోలీసు ఉద్యోగి క్రమశిక్షణ, అంకితభావం, బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఏఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం పోలీసు అధికారులు మరియు సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎం.డి. యూనస్ అలీ, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, సమ్మయ్య, మల్లేష్, ఆర్ఐలు రామ్‌నిరంజన్, త్రిపాల్, శేఖర్, రామకృష్ణ, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్టాళ్లను సందర్శించిన మంత్రి జూపల్లి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 15 :
80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మహబూబ్‌నగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలు అందిస్తున్న సేవలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముందుగా గ్రామీణాభివృద్ధి శాఖ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను మంత్రి సందర్శించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను పరిశీలించారు. వి.బి.జీ. రాంజీ, పి.ఎం.కె.ఎస్.వై, స్వచ్ఛ భారత్ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫొటో ప్రదర్శనను వీక్షించారు. అనంతరం చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించి చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను పరిశీలించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించి, సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అటవీ, జిల్లా వైద్యారోగ్య, విద్య, విద్యుత్, వ్యవసాయ, మత్స్య, రోడ్లు-భవనాలు, ట్రాఫిక్ పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కూడా మంత్రి సందర్శించారు. ఆయా శాఖలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులతో చర్చించారు.



**స్టాళ్ల ప్రదర్శనలో మెప్మాకు ప్రథమ బహుమతి**

స్టాళ్ల ప్రదర్శనలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌కు ఉత్తమ స్టాల్‌గా ప్రథమ బహుమతి లభించింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌కు ద్వితీయ బహుమతి, మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌కు తృతీయ బహుమతి లభించింది. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, ఉద్యోగులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశంసా పత్రాలను సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,దేవరకద్ర శాసన సభ్యులు సభ్యులు జి. మధు సూదన్ రెడ్డి, ఎన్. పి. డి. జానకి,మేయర్ మమత,ట్రైనీఅసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా మధుసూదన్ రెడ్డి,భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాల కోటి,అదనపు కలెక్టర్ లు మధుసూదన్ నాయక్ రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్ బి హరిప్రియ,తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - ఎన్టీఆర్ మినీ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేముల వీరేశం.




నిర్మల్ ఆగస్టు15 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)
నిర్మల్ జిల్లా పట్టణంలోని మినీ స్టేడియంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్ కు అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ గీతాలాపన, గేయాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రభుత్వ విప్ ఈ సందర్భంగా, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి వివరాలను ఆయన కూలంకషంగా వివరించారు. అధికారుల పనితీరుతో జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుస్తుందని చెప్పారు. జిల్లా అధికారులు సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు. వేడుకల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎమ్మెల్యేలు కలిసి విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. అవార్డులు ఉత్తమ పనితీరుకు నిదర్శనమని, అవార్డులు లభించిన అధికారులు మరింత ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి, వారిని అభినందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శనను తిలకించి, స్టాళ్లను వీక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోలీస్ పరేడ్ అందరిని ఆకట్టుకుంది. జిల్లా మహిళా సంఘాలకు మంజూరైనటువంటి 50 కోట్ల రూపాయల విలువైన చెక్కులను వారికి అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఏఎస్పి సాయి కిరణ్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### మైల్‌స్టోన్ యూత్ ఆధ్వర్యంలో ఉత్సాహభరిత వేడుకలు – విజయవంతమైన రక్తదాన శిబిరం

నాగర్ కర్నూల్ ఆగస్టు 15 ప్రజా కలం (ప్రతినిధి): నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డులో మైల్‌స్టోన్ యూత్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో కీలకమని, యువత దేశ అభివృద్ధిలో చురుకైన భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరంలో 100 మందికి పైగా యువత రక్తదానం చేశారు. 30 సార్లు రక్తదానం చేసి ఎంతోమందికి ఆపదలో అండగా నిలిచిన ధన్నోజు వీరేష్ ఈ సందర్భంగా మరోసారి రక్తదానం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని మైల్‌స్టోన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. నరేష్ తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న పాలమూరు బ్లడ్ బ్యాంక్ వారికి మైల్‌స్టోన్ యూత్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి సహకరించిన యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రాగి శ్రవణ్, తిరుపతి, సూర్య, డాక్టర్ మణి, పాత తేజవర్ధన్ రెడ్డి, ఆవుల వంశీ, పట్నం శివ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి జయంతిని అధికారికంగా నిర్వహించాలి



నిర్మల్ ఆగస్టు15 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు శ్రీకాంతా చారి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పవా ర్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. శనివారం భైంసాలో శ్రీకాంత్ చారి జయంతిని జరుపుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. అదేవిధంగా త్వరలో భైంసాలో విగ్రహ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. విగ్రహం ఏర్పాటు చేస్తామని పలుమార్లు అనుమతి అడిగినప్పటికీ జిల్లా ఎస్పీ కలెక్టర్, అనుమతికి నిరాకరించాలని ఇది సరికాదన్నారు. అమరవీరుల విగ్రహాల ఏర్పాటు చేసుకుందామంటే అంక్ష లు విధించడం ఏంటి అన్నారు. నిర్మల్ లో కాంగ్రెస్ నాయకుల విగ్రహాల ఏర్పాటుకు అనుమతిస్తూ భైంసాలో ఇలా చేయడం సరి కాదన్నారు. అనుమతి లేకున్నా శ్రీకాంతాచారి విగ్రహం ఏర్పాటుచేసి తీరతామన్నారు.

# ప్రజల సౌకర్యార్థం మండల స్థాయిలో ప్రజావాణి

### - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్, ప్రజాకలం ప్రతినిధి ఆగస్టు-15:
ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి మండల స్థాయిలో కూడా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను మండల స్థాయిలో ఎం .పి డి. ఓ కార్యాలయం లో ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహిస్తున్నందున, తమ సమస్యలు, వినతులు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.
మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎంపీహెచ్ఎస్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్ సి హెచ్ ఎస్ వి ఎస్ చార్యులు

మరిపెడ, ఆగస్టు 15 ప్రజా కలం ప్రతినిధి మహబూబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మల్టీ పర్పస్ హెల్త్ సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న



ఎన్.సి.హెచ్.ఎస్.వి.ఎస్. చార్యులు ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ రాంచంద్రునాయక్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ సంయుక్తంగా చార్యులు కి ఈ అవార్డును అందజేసి అభినందించారు. వైద్య ఆరోగ్య శాఖలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలు, విధి నిర్వహణలో చూపిస్తున్న నిబద్ధతను గుర్తించి ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత చార్యులు గారిని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. చార్యులు గారికి ఈ అవార్డు రావడం తమ కేంద్రానికి ఎంతో గర్వకారణమని వైద్యాధికారి డాక్టర్ రవి పేర్కొన్నారు. తన విధి నిర్వహణలో చార్యులు ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజలకు మరిన్ని మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికి కృషి చేస్తానని అవార్డు గ్రహీత చార్యులు ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# కొయ్యూరులో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

## గ్రామ పంచాయతీలో వేడుకగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

మల్హార్, ఆగస్టు 15 ప్రజాకలం ప్రతినిధి...
కొయ్యూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొండ రాజమ్మ-సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సావేందర్, కార్యదర్శి పంచగిరి రాజు, కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీ తెప్పల రజిత, వేమునూరి రమ, వార్డు సభ్యులు మధు, సరమ్మ, లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే నాయకులు ఆయుబ్, లచ్చన్న, వేల్పుల మహేందర్, రాజేందర్, పాఠశాలల ప్రిన్సిపాల్స్ శారద, సుదర్శన్, రాజు, జీపీ సిబ్బంది, మహిళలు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తల్లాడ లో ఘనంగా చెరుకూరి కిరణ్ జన్మదిన వేడుకలు



తల్లాడ ఆగస్టు 15 ప్రజా కలం న్యూస్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు వైరా కు చెందిన చెరుకూరి కిరణ్ జన్మదిన వేడుకలు తల్లాడ లో రాయల రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాలీబాల్ కోర్టు నందు కేక్ కట్ చేసి కిరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా రాము మాట్లాడుతూ చెరుకూరి కిరణ్ రాజకీయాల్లో అందరితో కలిసి మెలిసి ఉంటూ సోదర భావంతో మెలుగుతూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు పొందారని ,మంత్రి సీతక్కకు అత్యంత సన్నిహితంగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కూడా నిరంతరం కృషి చేస్తున్నారని ,అలాంటి వ్యక్తి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు మరెన్నో సేవలు అందించే విధంగా భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని కల్పించాలని అని అన్నారు .ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్ తో పాటు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు

## గాంధీనగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - జాతీయ జెండాను ఆవిష్కరించిన కాలనీ అధ్యక్షుడు చెరుకు వెంకట రాజిరెడ్డి

హనుమకొండ ఆగస్టు 15 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ 57వ డివిజన్ గాంధీనగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీనగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చెరుకు వెంకట రాజిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో గాంధీనగర్ వీధులు మార్మోగాయి. ర్యాలీలో స్థానికులు, యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలను చేతబూని దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ ఐక్యత,అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీనగర్ అభివృద్ధికి కమిటీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు



చేపడతామని తెలిపారు. ర్యాలీ అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి,స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేసి,స్వీట్స్ పులిహోర పంపిణీ చేసిన నాయకులు
### - పెద్ద ఎత్తున తరలిన బీఆర్ఎస్ శ్రేణులు..



తల్లాడ ఆగస్ట్ 15, ప్రజా కలం న్యూస్ ఖమ్మం జిల్లా తల్లాడ పట్టణంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకల్లో సుమారు 500 మందికి పైగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సండ్ర వెంకటవీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేడుకలకు హాజరైన అభిమాన ప్రజలకు, కార్యకర్తలకు పులిహోర పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు,తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట లాల్, జీవీఆర్,దగ్గుల శ్రీనివాస రెడ్డి,దగ్గుల రాజశేఖర్ రెడ్డి, కేతినేని వెంకట చలపతిరావు, కోడూరి వీర కృష్ణారావు,దిరిశాల దాసురావు,అన్నారు గూడెం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ లతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్‌లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - ఎంపీడీవో క్రాంతి కుమార్ - ప్రతి సోమవారం మండల స్థాయి అధికారుల సమక్షంలో నిర్వహణ

మల్హర్, ఆగస్టు 15 ప్రజాకలం ప్రతినిధి... మల్హర్‌రావు మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 17 సోమవారం నుండి ప్రతి సోమవారం మండల స్థాయి 'ప్రజావాణి' కార్యక్రమం నిరంతరాయంగా నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్రాంతి కుమార్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.



ప్రభుత్వ నూతన ఉత్తర్వుల ప్రకారం.. ప్రజల విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించేందుకు మండల పరిషత్ ఆఫీసులో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని సమస్త మండల స్థాయి అధికారులు అందరూ తమ శాఖల అర్జీల పరిష్కారం కోసం ఈ ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో క్రాంతి కుమార్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలను సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## త్యాగాల స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

### - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తహసీల్దార్ విజయ్ సాగర్
### - మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి.. దేశభక్తిని చాటుకోవాలి

వరంగల్/వర్ధన్నపేట, ఆగస్టు 15 (ప్రజాకలం ప్రతినిధి): జాతీయ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ విజయ్ సాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధులు, జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్ సాగర్ మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ జీవితాలను, సుఖాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి త్యాగాల



ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితగాథలు, దేశం కోసం వారు చేసిన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని కేవలం వేడుకగా జరుపుకోవడం కాకుండా, మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. దేశాభివృద్ధి, సమాజ సంక్షేమం కోసం ప్రతి భారతీయ పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని తహసీల్దార్ హితవు పలికారు. స్వచ్ఛత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశభక్తి వంటి విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతి భారతీయ పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం సమర్పించారు.

## వాగ్దేవి పాఠశాలలో ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్యాప్రదర్శనలు




తానూర్,ఆగస్టు15 (ప్రజా కలం): మండల కేంద్రమైన తానూర్ లోని వాగ్దేవి విద్యానికేతన్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను పాఠశాల డైరెక్టర్ పి. అరవింద్ రెడ్డి ఆవిష్కరించారు,స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో భాగంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థిని -విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి,విద్యార్థులు మహనీయుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉషాకిరణ్మాయి,డైరెక్టర్ అవినాష్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు..

## "నా దేశం - నా బాధ్యత" భావన ప్రతి భారతీయుడిలో ఉండాలి

### స్వతంత్ర వీరుల త్యాగం -మన కర్తవ్యం
### రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
### ఐక్యతే మన బలం - దేశభక్తే మన ఆయుధం
### భారతదేశ అభివృద్ధికి పాటుపడదాం! : జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా




మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 15 :

అందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!. ఆసీనులైన స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, పుర ప్రముఖులకు, ప్రజలకు, అధికారులకు, విద్యార్థిని. విద్యార్థులకు, పాత్రికేయులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు.

భారత స్వాతంత్ర్యం - స్వతంత్ర వీరుల త్యాగం -మన కర్తవ్యం

"వందేమాతరం" - "జై హింద్" అనే నినాదాలు భారత స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తినిచ్చాయి. ఎన్నో సంవత్సరాల బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందింది. ఈ స్వాతంత్ర్యం ఒక్కరోజులో లభించినది కాదు. ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాలు, బలిదానాల ఫలితమే మన స్వాతంత్ర్యం. ఈస్ట్ ఇండియా కంపెనీ ద్వారా బ్రిటిష్ వారు భారతదేశంలో తమ అధికారాన్ని విస్తరించారు. భారతీయుల సంపదను 200 సంవత్సరాల పాటు దోచుకున్నారు. రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారతీయుల హక్కులను అణచివేశారు. దీనికి వ్యతిరేకంగా ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష పెరిగింది. భారత స్వాతంత్ర్యోద్యమంలో అనేకమంది వీరులు తమ జీవితాలను సంపదలను దేశానికి అంకితం చేశారు. మహాత్మా గాంధీ సత్యం, అహింసా మార్గాలను అనుసరించి ప్రజలను ఏకం చేశారు. సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి ఉద్యమాలను నడిపించారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి యువ వీరులు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ "నాకు రక్తం ఇవ్వండి - నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అంటూ ప్రజల్లో దేశభక్తిని రగిలించారు. అల్లూరి సీతారామరాజు గిరిజనులను ఏకం చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడారు. ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరనారులు కూడా ధైర్యంగా బ్రిటిష్ వారిని ఎదిరించారు. ఇలా కోట్లాది మంది స్వాతంత్ర్య సమరయోధులు జైలు శిక్షలు అనుభవించి, తమ ఆస్తులను కోల్పోయి, చివరకు ప్రాణాలను సైతం త్యాగం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మాటల్లో వర్ణించడం సాధ్యం కాదు. వారు తమ కుటుంబాల కంటే దేశాన్ని గొప్పదిగా భావించారు. "దేశం కోసం జీవించడం గొప్పది, దేశం కోసం మరణించడం మహోన్నతం." అనుకున్నవారి త్యాగాల వల్లే మనం నేడు స్వేచ్ఛగా మాట్లాడుతున్నాం, చదువుకుంటున్నాం, మనకు నచ్చిన వృత్తిని ఎంచు కుంటున్నాం. కాబట్టి వారి త్యాగాలను ఎప్పటికీ మరచిపోకూడదు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నిజమైన నివాళి దేశాన్ని అభివృద్ధి చేయడమే. పౌరులుగా మనకు కొన్ని ముఖ్యమైన బాధ్యతలు ఉన్నాయి. క్రమశిక్షణతో ఉండాలి. దేశ చట్టాలను గౌరవించాలి. జాతీయ జెండా, జాతీయ గీతాన్ని గౌరవించాలి. కుల, మత, ప్రాంత భేదాలను విడిచిపెట్టి సమైక్యంగా ఉండాలి. పర్యావరణాన్ని పరిరక్షించాలి. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి. అవినీతికి, అన్యాయానికి దూరంగా ఉండాలి. పెద్దలను గౌరవించి, చిన్నవారిని ప్రేమించాలి. దేశ అభివృద్ధికి మన వంతు కృషి చేయాలి. మంచి పౌరులుగా ఎదిగి భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటాలి. "నా దేశం - నా బాధ్యత" అనే భావన ప్రతి భారతీయుడిలో ఉండాలి. స్వాతంత్ర్య సమరయోధులు మనకు అందించిన స్వేచ్ఛను కాపాడుతూ, దేశ సమైక్యతను పెంపొందించాలి. "ఐక్యతే మన బలం - దేశభక్తే మన ఆయుధం." భారత స్వాతంత్ర్యం అనేది మన పూర్వీకుల అమూల్యమైన త్యాగాల ఫలితం. వారి ఆశయాలను నెరవేర్చడం మనందరి బాధ్యత. పౌరులమైన మనం క్రమశిక్షణతో మెలిగి, దేశానికి ఉపయోగపడే భావి భారత పౌరులుగా నిలవాలి. "స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం -భారతదేశ అభివృద్ధికి పాటుపడదాం!" స్వల్ప వ్యవధిలోనే తెలంగాణ స్థిరమైన ఆర్థిక ప్రగతితో సుసంపన్న రాష్ట్రంగా అవతరించింది. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన, పారదర్శక పాలన సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలి అన్న లక్ష్యాలతో ముందుకుసాగుతుంది . ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కంకణబద్ధమై ఉంది. నేటి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించింది. అలాగే మహోన్నత చారిత్రక మహబూబ్ నగర్ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అనేక పథకాలు, కార్యక్రమాలు రూపొందించి అమలు చేయడం జరుగుతున్నది. ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే, అభివృద్ధి ఫలాలు అందరికీ పంచే కార్యక్రమం అసిధారా వ్రతంగా, మహా యజ్ఞంగా కొనసాగుతున్నది. మన జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను మీ ముందు ఉంచుతున్నాను. మహాలక్ష్మిపథకంకొత్త ప్రభుత్వం అధికారం చేపట్టి 2023 డిసెంబర్ 9వ తేదీ నుంచి మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసింది. ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించింది. జిల్లాలో ఇప్పటికి దాదాపు 3.65 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 176 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది.

## ఆళ్లపల్లి మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### - జాతీయ జెండా ఆవిష్కరించిన వాసం శ్రీకాంత్, సుస్మిత దంపతులు

ఆళ్లపల్లి, ఆగస్టు 15, ప్రజాకలం భారతదేశ 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆళ్లపల్లి మండలంలో అత్యంత ఘనంగా, ఉత్సాహంగా జరిగాయి. గ్రామమంతా త్రివర్ణ పతాకాలతో, దేశభక్తి నినాదాలతో నిండిపోయింది ఈ సందర్భంగా ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ దిమ్మె దగ్గర మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అదే క్రమంలో ఆళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వాసం సుస్మిత సైతం జాతీయ జెండావిష్కరించడం ఒకే కుటుంబానికి చెందిన భార్యభర్తలు జెండావిష్కరణ చేయడం విశేషం. ఈఏడాదిలో నూతనంగా సర్పంచ్ అభ్యర్థిగా సుస్మిత ఎన్నిక కావడం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా శ్రీకాంత్ నియమితులు కావడంతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామపంచాయతీ సభ్యులు, వార్డు మెంబర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటారు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ "భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది మహనీయులు ప్రాణత్యాగం చేశారు. వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత. యువత దేశభక్తితో, క్రమశిక్షణతో ముందుకు సాగాలి. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య



విలువల పరిరక్షణ కోసం పని చేస్తుంది" అని అన్నారు సర్పంచ్ వాసం సుస్మిత మాట్లాడుతూ "స్వాతంత్రం అంటే కేవలం వేడుక కాదు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడం, ప్రతి పేదవాడికి న్యాయం చేయడమే అసలైన స్వాతంత్ర స్ఫూర్తి. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. పరిశుభ్రత, విద్య, ఆరోగ్యంలో మన గ్రామం ఆదర్శంగా నిలవాలి" అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆళ్ళపల్లి తహసిల్దార్ ఉమారాణి, ఎస్సై సోమేశ్వరరావు , ఎంపీడీవో శ్రీను, గ్రామ పెద్దలు గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, సిరినోముల వజ్రం , శ్రీనివాస్, తెలగాని శ్రీను, బుర్ర వెంకన్న, నరేడ్ల వెంకన్న, శ్రీను, నులకతాటి శ్రీను, బూరుగడ్డ కృష్ణ ,సత్యం,రాములు, వాసం శ్రీనాథ్ ,భరత్, ప్రశాంత్ , సాయి, రాజు, సంపత్,కండె కృష్ణ,మహిళలు వాసం సుశీల, మంగ, సారమ్మ, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

## GWMC 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ అధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ..

### - 80 మీటర్ల జాతీయ జెండాతో దేశభక్తి చాటిన ప్రజలు

హనుమకొండ ఆగస్టు 15 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ వడ్డేపల్లిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశభక్తి,జాతీయ ఐక్యత,త్రివర్ణ పతాకంపై గౌరవాన్ని ప్రజల్లో మరింత పెంపొందించాలనే సంకల్పంతో GWMC 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో 80 మీటర్ల భారీ జాతీయ జెండాను చేతబూని యువత,విద్యార్థులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగగా,80 మీటర్ల జాతీయ జెండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా డా.దాస్యం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ..మన జాతీయ






జెండా మన స్వాతంత్ర్యానికి,దేశ గౌరవానికి,జాతీయ ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ,యువతలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని పెంపొందించేందుకు గత ఐదు సంవత్సరాలుగా ప్రతి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న యువత,విద్యార్థులు, మహిళలు, స్థానిక ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పదాధి కారులు,నాయకులు, కార్యకర్తలు, యువత,విద్యార్థులు, మహిళలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీగా డి.అమరవాయి

## సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డికి ప్రశంసాపత్రం




గద్వాల ప్రతినిధి ఆగస్టు 15 ప్రజా కలం: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు గ్రామ పంచాయతీలను ఉత్తమ అభివృద్ధి పంచాయతీలుగా ఎంపిక చేశారు.మల్దకల్ మండలం డి.అమరవాయి గ్రామ పంచాయతీ జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. డి.అమరవాయి గ్రామ పంచాయతీ జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం..

## - గోపాల్ రెడ్డి నగదు పురస్కారాలు



గద్వాల ప్రతినిధి ఆగస్టు 15 ప్రజా కలం:జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ, విద్యాప్రదాత గోపాల్ రెడ్డి నగదు పురస్కారాలు అందజేశారు.పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన అక్షయకు మొదటి బహుమతిగా రూ.5,000, అఖిలేష్‌కు రెండో బహుమతిగా రూ.3,000, శివకృష్ణకు మూడో బహుమతిగా రూ.2,000 అందజేశారు. అదేవిధంగా బ్యాంకు ఉద్యోగి సోమన్న తరపున అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.5,000, రెండో బహుమతిగా రూ.3,000 నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అమరవాయి గ్రామ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నరేష్, ఉపసర్పంచ్ డబ్బ రంగన్న, మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్



ప్రజా కలం ఆగస్టు 15 గద్వాల ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వై.శైలజ శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ వై. శైలజ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి, ఉపసర్పంచ్ చాపలకండ్ల కర్రెన్న, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ సామాజిక సేవా పురస్కారం అందుకున్న ఇ.వి.శ్రీనివాస్ రావు

హనుమకొండ ఆగస్టు 15 ప్రజా కలం ప్రతినిధి సామాజిక సేవా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఇ.వి. శ్రీనివాస్ రావుకు "బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు" లభించింది.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హనుమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఇ.వి.



శ్రీనివాస్ రావు మాట్లాడుతూ..ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.పార్లమెంట్ సభ్యురాలు,శాసనమండలి సభ్యులు,శాసనసభ్యులు,జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్,ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో ఈ పురస్కారం అందుకోవడం తనకు ఎంతో గౌరవంగా,ఆనందంగా ఉందన్నారు.తన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించిన జిల్లా కలెక్టర్,ప్రజాప్రతినిధులు, అధికారులు,నిర్వాహకులకు ఇ.వి. శ్రీనివాస్ రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్బీఐ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

## మహనీయుల ఆశయ సాధనే ప్రతి భారత పౌరుని కర్తవ్యం

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి - ఎస్బీఐ మేనేజర్ డేవిడ్ విల్సన్

ఆగస్టు 15 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)

జాతీయ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని స్థానిక ఎస్బీఐ కార్యాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ డేవిడ్ విల్సన్ సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మేనేజర్ డేవిడ్ విల్సన్ మాట్లాడుతూ.. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం, ప్రాణత్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలు, దేశం కోసం వారు చేసిన త్యాగాలను యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరిస్తూ దేశ పురోగతికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.జాతీయ పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా దేశభక్తి, ఐక్యత, బాధ్యతా భావాలను పెంపొందించేలా ఉండాలని పేర్కొన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, క్యాషియర్‌తో పాటు బ్యాంకు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

## - దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## - ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలి -పాలకుర్తి సారంగపాణి

ఆగస్టు 15 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ సారంగపాణి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్



కమిషనర్ కమ్మం కృష్ణ, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, బానోతు జ్యోతి, నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, తిరుపతి సురేష్, చిలువేరు రమ, సిలువేరు కుమారస్వామి, తిరుపెల్లి వాణి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

## - అంబేద్కర్ నగర్ కు చెందిన చట్ట అలెక్కుకు రూ.92 వేల చెక్కు అందజేత

## - ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల వైద్య ఆరోగ్య ప్రదాయిని

## - అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ చీటూరి రాజు



వర్ధన్నపేట ఆగస్టు 15:- ( ప్రజా కలం ప్రతినిధి )

అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన చట్ట అలెక్కుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.92,000 విలువైన రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ సర్పంచ్ చీటూరి రాజు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చీటూరి రాజు మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల సమయంలో ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వ సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింత బాబు, వార్డు సభ్యులు బంక సందీప్, యకరా సందీప్, యువజన సభ్యులు బంక సుధీర్, సింగరపు సుధీర్, బొక్కల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హనుమకొండ ఆగస్టు 15 ప్రజా కలం ప్రతినిధి 4వ బెటాలియన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 4వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ డి. శివ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి కమాండెంట్ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించి దేశభక్తిని చాటుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవ,సేవ పథకాలను పొందిన సిబ్బందికి అందజేశారు.విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంషా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా కమాండెంట్ శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలనుస్మరించుకున్నారు.స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగానే మనకు స్వేచ్ఛా భారతదేశం లభించిందని పేర్కొన్నారు.దేశ సమగ్రత, సార్వభౌమత్వం మరియు శాంతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.పోలీస్ సిబ్బంది ప్రజల భద్రత కోసం అంకితభావంతో పనిచేయాలని



పిలుపునిచ్చారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు.యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని,దేశ సేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమాండెంట్ రాజేందర్, ఆర్ఐలువిజయ్,కార్తీక్,రవి,పురుషోత్తం రెడ్డి, సర్వర్,రాజ్ కుమార్, కృష్ణ, రాంచందర్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది మరియు మినిస్ట్రీయల్, యూనిట్ మెడికల్ స్టాఫ్ పాల్గొన్నారు.అధికారులు,సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.




# ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్న కే యూ సీఐ రవికుమార్

హనుమకొండ ఆగస్టు 15 ప్రజా కలం ప్రతినిధి

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.రవికుమార్ ఉత్తమ ఉద్యోగ అవార్డును అందుకున్నారు.జిల్లా పోలీస్ శాఖలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆయనను ఎంపిక చేయగా,జాయింట్ కలెక్టర్ ఎన్.రవి చేతుల మీదుగా సీఐ ఎస్.రవికుమార్ అవార్డును స్వీకరించారు.అనంతరం ఎసిపి నరసింహ రావు అధికారులు,సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# గౌడ చైతన్య సభను జయప్రదం చేద్దాం

## తాలూకా గౌడ సంఘం అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్



నాగర్‌కర్నూల్ ఆగస్టు 15 ప్రజా కలం ప్రతినిధి ): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా ఈ నెల 18న గౌడ చైతన్య సభను నాగర్‌కర్నూల్ తాలూకా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తాలూకా గౌడ సంఘం అధ్యక్షుడు వంగ లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. గౌడ బిడ్డలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నాడు10 గంటలకు హౌసింగ్ బోర్డు కాలనీలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నుంచి సుమారు వెయ్యి బైకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలతో నివాళు లర్పిస్తామని తెలిపారు అనంతరం పాత కలెక్టరేట్ సమీపంలోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో గౌడ చైతన్య సభ నిర్వహిస్తున్నట్లు సూచించారు నాగర్‌కర్నూల్ తాలూకాలోని గౌడ సామాజిక వర్గం పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా గోడపత్రికను తాలూకా గౌడ సంఘం అధ్యక్షుడు వంగ లక్ష్మణ్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేశవులు గౌడ్, రమేష్ గౌడ్, అశోక్ గౌడ్, మదన్ గౌడ్, బాలస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ సింగల్ విండోలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

గద్వాల ప్రతినిధి ఆగస్టు 15 ప్రజా కలం: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్దకల్ సింగిల్ విండో కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ ఎస్. తిమ్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ తిమ్మారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ ఐక్యత, అభివృద్ధికి అందరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కె. విష్ణు, డైరెక్టర్లు బి. విష్ణు, లంబాడి లోక్యానాయక్, హెచ్. శేషమ్మ, పెద్ద పాగుంటన్న, మల్దకల్ గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్, ఉపసర్పంచ్ సత్యమ్మ, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహులు, నరేందర్, మధు, పరుశరాముడు, పలువురు రైతులు, సింగల్ విండో సిబ్బంది పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



గద్వాల ప్రతినిధి ఆగస్టు 15 ప్రజా కలం:జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ కేశవులు కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంజులరాణి, కిరణ్, కమ్మరి సునీత, లత, టీఎన్ఆర్ జగదీష్, మోహన్ యాదవ్, గువ్వల గోపాల్, కురువ పుల్లయ్య, డి. శేఖర్ నాయుడు, నాగర్‌దొడ్డి వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిశిలా క్షేత్రంలో ఘనంగా అన్నదానం

## శేషంపల్లి నరసింహులు

ప్రజా కలం ఆగస్టు 15 గద్వాల ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శేషంపల్లి నరసింహులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు నరసింహులు అన్నదానం చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు భక్తిశ్రద్ధలతో భోజనం వడ్డించగా, పలువురు భక్తులు అన్నదానంలో పాల్గొని భోజనం స్వీకరించారు.ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ... భక్తులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిచ్చే సేవా కార్యక్రమమని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో భవిష్యత్‌లోనూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని అన్నారు.అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన శేషంపల్లి నరసింహులను భక్తులు, స్థానికులు అభినందించారు.



# చేర్యాల నకాశీ చిత్రకళకు గవర్నర్ ప్రశంసలు

-- ఎట్ హోమ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న నకాశీ మాస్క్‌లు

-- నకాశీ కళా విశేషాలను కళాకారుడు దనాలకోట రాకేశ్‌ను అడిగి తెలుసుకున్న గవర్నర్

-- కళాకారుడు రాకేశ్‌ను అభినందించిన గవర్నర్

హైదరాబాద్, ఆగస్టు 15 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిన చేర్యాల నకాశీ చిత్రకళను గవర్నం శివ ప్రతాప్ శుక్లా ప్రశంసించారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ జానపద కళా సంప్రదాయానికి చెందిన నకాశీ మాస్క్‌లు శనివారం సాయంత్రం లోక్‌భవన్‌లో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ ఎట్ హోమ్ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

ఎట్ హోమ్ కార్యక్రమం ఏర్పాట్లలో భాగంగా ఏర్పాటు చేసిన నకాశీ మాస్క్‌లను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, గవర్నర్ సతీమణి జానకి శుక్లా ప్రత్యేకంగా పరిశీలించారు. నకాశీ కళలోని కళాత్మకత, ప్రత్యేకతలకు గవర్నర్ ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ నకాశీ కళాకారుడు దనాలకోట రాకేశ్‌ను గవర్నర్ అభినందించారు. నకాశీ కళలోని ప్రత్యేకతలు, మాస్క్‌ల తయారీ



విధానం, వాటి వెనుక ఉన్న కళా సంప్రదాయాల గురించి దనాలకోట రాకేశ్ గవర్నర్ దంపతులకు వివరించారు. తన తండ్రి, ప్రముఖ నకాశీ కళాకారుడు దనాలకోట వైకుంఠం నుంచి ఈ కళను నేర్చుకున్నట్లు రాకేశ్ తెలిపారు. చేర్యాల నకాశీ చిత్రకళకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో తన తండ్రి దనాలకోట వైకుంఠం విశేష కృషి చేశారని రాకేశ్ వివరించారు. 2024లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో చేర్యాలకు చెందిన దనాలకోట వైకుంఠం ప్రతిభను, దశాబ్దాలుగా నకాశీ కళను పరిరక్షిస్తున్న తీరును ప్రత్యేకంగా ప్రశంసించారని తెలిపారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ జానపద కళ గొప్పతనాన్ని దేశ ప్రజలకు పరిచయం చేయడంలో 'మన్ కీ బాత్' ద్వారా ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.

కాగా, లోక్‌భవన్ దర్బార్ హాల్ లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా బతుకమ్మ, రామాయణం, కృష్ణలీలలు, గ్రామీణ మహిళల జీవన దృశ్యాలు, వినాయక జననం తదితర ఇతివృత్తాలతో రూపొందించిన నకాశీ చిత్రాలు అధికారులు ఏర్పాటు చేశారు.

చేర్యాల నకాశీ చిత్రకళ తెలంగాణ జానపద కళా సంపదలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని గవర్నర్ పేర్కొన్నారు. ఇలాంటి సంప్రదాయ కళలను ప్రోత్సహించడం, కళాకారులను అభినందించడం, ఈ కళా సంపదను భావితరాలకు అందించడం అవసరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శశీకిరణాచారి తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాటరాయుళ్ల అరెస్ట్..

ఇబ్రహీంపట్నం ఆగస్టు 15( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని డబ్బా గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఈరోజు సాయంత్రం సుమారుగా 8 గంటల ప్రాంతంలో ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తన సిబ్బందితో యుక్తంగా అట్టి పేకాట స్థావరంపై దాడి చేయగా డబ్బా,వర్షకొండ,అమ్మక్కపేట మెట్పల్లి ప్రాంతాలకు చెందిన ఏడుగురు వ్యక్తుల వద్ద 8300/- రూపాయల నగదు మరియు పేకముక్కలను సీజ్ చేసి 7 గురు వ్యక్తులపై కేసు నమోదు చేయనైనది ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వార్డు సభ్యులు, నాయకులకు మెమొంటోలు.

నిర్మల్ ఆగస్టు15 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కుబీర్ మండలం పార్డి (బి) గ్రామం వార్డు సభ్యులు, స్థానిక




నాయకులకు రవి సింగ్ మెమొంటోలను బహూకరించారు. శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా సేవలో ముందుండే వార్డు సభ్యులు, నాయకులను ఠాకూర్ రవి సింగ్ ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. సమాజ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. యువత దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా పార్డి(బి)లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల, జ్యోతిర్మయి ప్రవేట్ పాఠశాలలోని ప్రతిభ కలిగిన విద్యార్థులకు సైతం మెమొండ్లను బహుకరించి ప్రోత్సహించారు.గ్రామ,సమాజ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు నాయకులు చేస్తున్న సేవలను ఠాగూర్ రవి సింగ్ గుర్తించి నందుకు పలువురు గ్రామ పెద్దలు రవి సింగ్ ను అభినందించారు. మెమొంట్లను పొందిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ గఫూరోద్దీన్, గాంధారి సాయినాథ్,లు కాగా, వార్డు సభ్యులు అన్నేవార్ సాయినాథ్, లక్ష్మణ్, వినయ్ కుమార్ తదితరులలన్నారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నాగర్ కర్నూల్ ఆగస్టు 15 ప్రజా కలం (ప్రతినిధి ):

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగాజాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డా. కాళ్ళ నిరంజన్ గారు జిల్లా నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా డా. కాళ్ళ నిరంజన్ గారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు అయినప్పటికీ రాజ్యాంగ ఫలాలు సమాజానికి సమానంగా అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 140 కోట్ల జనాభాలో 120 కోట్ల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందినవారని, అయినప్పటికీ వారికి రాజకీయ రంగంలో సరైన వాటా లభించడం లేదని అన్నారు. బీసీలకు చట్టసభలలో రాజకీయ రిజర్వేషన్లు కల్పించకుండా దాటవేత ధోరణి కొనసాగుతోందని విమర్శించారు. దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతోందని, పాలకుల ప్రసంగాలలో ఆకర్షణ ఉన్నప్పటికీ ఆచరణలో అమలు కనిపించడం లేదని ఆయన పేర్కొన్నారు. 80 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఉచిత రేషన్ బియ్యం కోసం జీవించాల్సి వస్తే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో ఆలోచించాల్సిన అవసరం ఉ ందని ప్రశ్నించారు. స్వాతంత్ర్య ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి అందే వరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## తహసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నాగర్ కర్నూల్ ఆగస్టు 15 ప్రజా కలం (ప్రతినిధి ): నాగర్ కర్నూల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా



నిర్వహించారు జాతీయ పతాకాన్ని తహసిల్దార్ తాబి తా రాణి ఆవిష్కరించిగా డిప్యూటీ తహసిల్దార్ ఈశ్వర్ కిరణ్ గిర్దావర్లు, జీపీఓలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు ఈ వేడుకలను ఉద్దేశించి తాసిల్దార్ తబిత రాణి మాట్లాడుతూ దేశభక్తి నినాదాలతో సిబ్బంది అందరూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. స్వాతంత్ర్యం మనకు ఎంతో మంది పోరాటాల త్యాగాల ఫలితం అని మన దేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ శుభ సందర్భంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు గ్రామ స్థాయిలో పారదర్శకత, వేగవంతమైన సేవలు అందించడమే మన లక్ష్యం కావాలని యువత దేశాభివృద్ధిలో భాగస్వాములై ముందుకు సాగాలన్నారు అనంతరం మిఠాయి పంపి ణీ చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## బొమ్మలరామారం మండల తాహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

బొమ్మలరామారం, ఆగస్టు 15 (ప్రజా కలం)

మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం రోజున ఇంచార్జ్ తాహసిల్దార్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని గ్రామ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపు నిచ్చారు స్వాతంత్ర్య దినోత్సవం మనకు కేవలం పండుగ రోజు మాత్రమే కాదని,దేశం కోసం త్యాగాలు చేసిన మహ నీయులను గుర్తుచేసుకునే పవిత్రమైన రోజు అని అన్నారు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుతూ దేశ సమగ్రత, ఐక్యతను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు బొమ్మలరామారం మండల అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో ప్రజల సహకారం అవసరమని ఆయన అన్నారు యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్య,ఉపాధి, సామాజిక సేవ రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు మండల తాసిల్దార్ కార్యాలయంతో పాటుగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్యామల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,పిఏసిఎస్ కార్యాలయంలో, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శోభారాణి,ఎంపీఓ శశికళ,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వెంకట్ రెడ్డి,నరేష్,పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లేశం, పిఏసిఎస్ డైరెక్టర్లు కృష్ణారెడ్డి, సూర్వి బిక్షపతి, రాజేశ్వర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు నరసింహ,రమేష్,పద్మ, రాజు, జిపిఓలు,మండల నాయకులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ హాజరై జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి నినాదాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు.

యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఐక్యత, దేశభక్తి సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని రావాలన్నారు.

రాష్ట్ర కమిటీ సభ్యులు నాగరాజుగౌడ్, కుత్బుల్లాపూర్ కార్యదర్శి అంగూరు గోవిందరావులు మాట్లాడుతూ.... జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక రకాల ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తూ జర్నలిస్టులు పక్షాన నిలబడిన ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ గుర్తు చేశారు. నిజమైన స్వతంత్ర ఫలాలు ప్రతి జర్నలిస్ట్ కు అందినప్పుడే నిజమైన స్వాతంత్రం లభిస్తుందన్నారు.

ఈకార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, బాలరాజు, సంజీవరెడ్డి, రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చిన్నబాబు, పి.శంకర్, జోగు వెంకటేష్, కోటేశ్వరరావు, సామల వెంకటేష్, బబ్ బాయ్, సాయి తేజ, పాల్గొన్నారు.



## బొమ్మలరామారం మండలంలోని విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

బొమ్మలరామారం, ఆగస్టు 15 (ప్రజా కలం)

80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ కార్యాలయంలో శనివారం రోజున విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సాయిదీప్ జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ సాయిదీప్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధి,సమగ్ర ప్రగతి కోసం ప్రతి పౌరుడు బాధ్య తాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ మెన్ ఉపేందర్ రావు,లైనింగ్ ఇన్స్పెక్టర్ పరమేష్,లైన్ మెన్ లు నిమ్మారెడ్డి, కేశవరెడ్డి, శ్రీనివాస్,శ్రీనివాస్,సురేందర్, దశరథ,క్రాంతి,మహేష్, నవీన్,కృష్ణ,లింగ,పాండు, సంతోష్,బిక్కు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - వాడవాడల రెపరెప లాడిన జాతీయ జెండా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంతో పాటు మండలంలో శనివారం 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వాడవాడల మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది. జాతీయ గీతం తో పాటు వందేమాతరాన్ని సైతం ఆలపించి జెండాను ఎగురవేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలపన చేసి కార్యక్రమాన్ని ముగించారు. అలాగే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కూడా జాతీయ పతాకాన్ని ఎగరవేసి జనగణమన గీతాన్ని ఆలపించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సైతం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఫామ్ హౌస్ లో జాతీయ పతాకాన్ని ఆ పార్టీ సీనియర్ నేత, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో సైతం ...

అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో సైతం సంబంధిత అధికారులు, ప్రిన్సిపాల్ లు, ప్రధాన ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే గ్రామాల్లో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో ఆకట్టుకున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజా కలం : ఎల్లారెడ్డి పట్టణంలోని పీఎం శ్రీ మోడల్ స్కూల్ లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా






నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తోట గాంధీ తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ను ప్రిన్సిపల్ తోట గాంధీ, తోటి ఉపాధ్యాయులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గత ఎడాది ఇంటర్, టెన్త్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అల్తమాష్ జహంగీర్, రాజశేఖర్, ప్రియదర్శిని, లక్ష్మణ్ సింగ్, బలవంతరావు, విద్యారమణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ నాయకుల వేషధారణలో మెరిసిన చిన్నారులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజా కలం : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో మెరిసిపోయారు. భరతమాత, ఝాన్సీ లక్ష్మీబాయి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ తో పాటు జవాన్లు, పోలీసుల వేషధారణలో పలువురు చిన్నారులు అందంగా ముస్తాబై జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలకు హాజరయ్యారు. వీరిని చూసిన పలువురు గ్రామస్తులు వారితో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నటరాజ్, ఉపాధ్యాయిని కృష్ణవేణి, గ్రామ ప్రజా ప్రతినిధులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ అవార్డు అందుకున్న ఎల్లారెడ్డి తహసిల్దార్

### - అలాగే పలువురు ఉద్యోగులకు సైతం ఉత్తమ అవార్డుల అందజేత




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజా కలం : విధి నిర్వహణలో భాగంగా అధికారులు అందించిన ఉత్తమ సేవలకు గుర్తింపు గా ఎల్లారెడ్డి తహసీల్దార్ బి. ప్రేమ్ కుమార్ జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డున అందుకున్నారు. రెవెన్యూ పరిపాలనలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించినందుకు ఆయనకు ఈ పురస్కారం లభించింది. అలాగే జిల్లా స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ అవార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పారదర్శకత, సమన్వయం, బాధ్యతతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. అవార్డు తన ఒక్కరి కృషి ఫలితం మాత్రమే కాదని, కార్యాలయ సిబ్బంది సహకారం కూడా ఎంతో ఉందని ప్రేమ్ కుమార్ తెలిపారు. సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

అలాగే నాయబ్ తహసిల్దార్ మానస, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ మహమ్మద్ మహసిబుద్దిన్ మొయిజ్, గిరిధవ అజయ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ లు సాయిరాం, మౌనిక, ఎండి ఇమ్రాన్ హెచ్ హెచ్ పి, పర్వయ్య ఆఫీస్ సబార్డినేట్ లు కూడా జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వీరికి తమ తమ కార్యాలయ సిబ్బంది, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# "స్వాతంత్ర్యం కోసం అమరులైన మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం"

### - పంద్రాగస్టు వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు పిలుపు

### - కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో దేశభక్తి వాతావరణాన్ని సంతరించుకుంది. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సలహాదారు వి హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..."దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తితో అభివృద్ధి పథంలో ముందుకు సాగుదాం" అని ఆయన పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశానికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా దేశభక్తి, ప్రజాసేవ, అభివృద్ధి పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులతో కలిసి వి హనుమంతరావు, కలెక్టర్, ఎమ్మెల్యే లు కాసేపు సరదాగా స్టెప్పులు వేసిన నృత్యాలు చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు లు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ.. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని సందేశం ఇచ్చారు. ఈ వేడుకలకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు హాజరయ్యారు.

# జాతీయ జెండాకు బీర్కూరు ఎంపీడీవో కార్యాలయంలో అవమానం

### - పైకి లాగాక జెండా ఎగరకపోవడంతో తిరిగి కిందికి దించి ఎగరవేసిన వైనం

### - జెండా కట్టే విధానం పై అధికారులకు అవగాహన లేకపోవడం తగదని విమర్శిస్తున్న ప్రజలు







జెండాను ఎగురవేస్తున్న దృశ్యం,
సరిగా ఎగరకపోవడంతో తిరిగి కిందికి దించుతున్న దృశ్యం.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజాకలం : కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకానికి అవమానకర పరిస్థితి ఏర్పడింది. జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం అది సక్రమంగా పైకి ఎగరకపోవడంతో అక్కడ కొంతసేపు ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. దీంతో జెండా సరిగా ఎగరడం లేదని గుర్తించిన అధికారులు వెంటనే దానిని కిందకు దించి, సరిచేసిన అనంతరం ఎంపీడీవో శ్రీనిధి మరోసారి జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ పతాకాన్ని సరిచేసిన అనంతరం కార్యక్రమాన్ని కొనసాగించారు. అయితే స్వాతంత్ర్య దినోత్సవం వంటి అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమంలో ఇలాంటి పరిస్థితి చోటు చేసుకోవడంపై అక్కడున్న పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ జెండా ఎగురవేతకు ముందే తాడు, జెండా, జెండా కట్టే విధానం తదితర అంశాలను అధికారులు ముందుగానే పరిశీలించి ఉండాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకానికి అత్యంత గౌరవం ఉండేలా అధికారులు అన్ని ఏర్పాట్లను ముందుగానే తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. జాతీయ పతాకం విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యానికీ తావులేకుండా స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల నిర్వహణలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొన్నారు.



# సర్పంచ్ కు ప్రధాని మోడీ ఫోటో అందజేసిన బిజెపి యువనేత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం జప్తి జానకం పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కు శనివారం ఆ గ్రామ బిజెపి యువ నాయకుడు, నాగిరెడ్డిపేట మండలం బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజు ప్రధాని మోడీ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు మెజారిటీ నిధులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వ అధినేత అయిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో గ్రామ పంచాయతీలో పెట్టకపోవడం శోచనీయమన్నారు. ఈ విషయమై గతంలో జరిగిన గ్రామసభలో తాను గుర్తు చేశానని, అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఇకనైనా అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని ఆయన హితవు పలికారు.

# వేడుకగా స్వాతంత్ర్య దినోత్సవం

### జాతీయ జెండాను ఆవిష్కరించిన సుదర్శన్ రెడ్డి

### వైభవంగా వేడుకలు

### అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 15:

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మీదట, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డెయిరీ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర



శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఆర్టీసీ, విద్యుత్ పౌర సరఫరాలు హౌసింగ్ తదితర శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు.

పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతు మన్ననలు అందుకున్నారు. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు, టైం స్కూల్ చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి పి.సుదర్శన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్. భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఎఫ్ ప్రశాంత్ బాజీరావు పాటిల్ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఎ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రమజీవులు మద్యం మత్తుల నుంచి ఆజాది కండి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 15

మజ్దూర్ మజ్దూర్ భాయి భాయి మజ్దూర్ సంఘటన (యూనియన్) ఆధ్వర్యంలో ముంబైలోని విలేపార్లే నాకా/ అడ్డ వద్ద 80వ స్వతంత్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా "పదికోట్ల ప్రజల మద్యం మత్తుల నివారణ" మెగా ప్రచారంలో భాగంగా బ్రహ్మకుమారిజ్ సంస్థకు చెందిన కుమారి తపస్విని దీదీ మాట్లాడుతూ తొలుత కార్మిక వర్గం మద్యం, సారా, గుట్కా, పాన్, సుపారీ లాంటి మత్తుల పానీయాల నుంచి "అజాద్ కావాలని" ఆమె మజ్దూర్ వర్గానికి పిలుపు ఇచ్చారు. ఇలాంటి జీవిత వినాశనానికి ఖర్చులు పెట్టే బదులు తమ పిల్లల విద్య, వైద్యం, సొంత ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేయాలని ఆమె కోరారు. యూనియన్ అధ్యక్షులు రమేష్ చౌవల్ మాట్లాడుతూ కార్మికులు సామాన్యులు కారు, తాము రాష్ట్ర నిర్మాతలమని, తాము లేకుండా ఈ దేశ వ్యవస్థ లేదని ప్రశంసించారు. ఐతే తమ కనీస కార్మిక హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పార్కర్ కాలేజ్ కు చెందిన విద్యార్తులు ఆన్లైన్ ఫ్రాడ్ గురించి అప్రమత్తంగా ఉండాలని మజ్దూర్లకు బోధించారు. స్థానిక పోలీస్ ఆఫీసర్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పలు స్థానిక కాంట్రాక్టర్లకు సన్మానం జరిగింది. ఇందులో నారపాక లక్ష్మణ్, కాశీం భాయ్, కె.రాములు, హరిదేవ్ సింగ్, కె.భాస్కర్, బీరప్ప, మహిపాల్, మదన్ చౌవన్, గ్రీనా దీదీ పాల్గొన్నారు.





# కార్మికులే అసలైన యోధులు

## ప్రగతినగర్‌లో శానిటేషన్ సూపర్‌వైజర్‌తో జెండా ఆవిష్కరణ

నిజాంపేట్, ఆగస్టు 15 (ప్రజాకలం):

సమాజ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులే అసలైన యోధులని ప్రగతినగర్ కాలనీవాసులు చాటిచెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతినగర్ చందు లేఅవుట్ జెండా సర్కిల్ వద్ద శనివారం నిర్వహించిన వేడుకల్లో సరికొత్త గౌరవ సంస్కృతి కనిపించింది. ప్రజారోగ్య రక్షణలో ముందుండే మున్సిపల్ శానిటేషన్ సూపర్‌వైజర్ మేకల నర్సింగరావుతో కాలనీవాసులు సగర్వంగా మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ.. నిత్యం ప్రజాసేవలో ఉండే పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి, తనకు జాతీయ జెండాను ఎగురవేసే అరుదైన అవకాశం కల్పించిన రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (=ఔా) సభ్యులు శరత్ రెడ్డి, గోవిందరావుతో పాటు స్థానిక ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ గౌరవం తనతో పాటు రాత్రింబవళ్లు కష్టపడే శానిటేషన్ కార్మికులందరికీ దక్కిన అపురూప గుర్తింపు అని పేర్కొన్నారు.అనంతరం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సూపర్‌వైజర్ నర్సింగరావును, శానిటేషన్ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజానికి సేవ చేసే శ్రామికులను సన్మానించడం అందరికీ స్ఫూర్తిదాయకమని స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, శానిటేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ

మహేశ్వరం, ఆగస్టు 15,(ప్రజా కలం)

మహేశ్వరం మండల కేంద్రం కోళ్లపడకల్ గ్రామం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్



విద్యార్థులతో తెలంగాణ రాష్ట్ర ఎస్సి సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్స్, గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం లో స్కూల్ విద్యార్థులకు ఆటవస్తులు క్రికెట్ కిట్టు, క్యారం బోర్డ్స్, వాలిబాల్సు త్రో బాల్స్ బ్యాట్మెంటల్స్ చెస్ బోర్డ్స్ చాలా పరికరాలను ఈఐపీఎల్ కంపెనీ శ్రీధర్ రెడ్డి ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ప్రవీణ్ ఉపసర్పంచి ఆవుల మల్లేష్ వార్డ్ మెంబర్ కోమటి నరేష్ శివరాములు రాఘవేందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 15,(ప్రజా కలం)

80 స్వతంత్ర దినోత్సవ వేడుకలను బాలాపూర్ మండలం లెనిన్ నగర్ మెయిన్ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు



రవీంద్ర చారి జాతీయ జెండాను ఎగరవేసి దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులకు నివాళు లర్పించి వారి సేవలను స్మరించుకున్నాము ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అసిస్టెంట్ కార్యదర్శి రెడ్డినాయక్ శాఖ కార్యదర్శి పిచ్చిరాజు వీరస్వామి శత్రు నాయక్ దత్తు నాయక్ నిర్మల లక్ష్మి జ్యోతి సువర్ణ శాంతి కామ్రేడ్స్ శీను మల్లయ్య తిరుపతయ్య మేస్త్రి ఏకలవ్య తదితరులు పాల్గొని స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్ణయించారు. బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కులగణన లేకుండా బీసీలకు న్యాయం ఎలా చేస్తారు ?

### - కులగణన నిర్వహిస్తేనే బీసీల సమగ్ర అభివృద్ధి సాధ్యం

### - ప్రెస్ మీట్ లో బీసీ సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు

కామారెడ్డి, ఆగస్టు 15 (ప్రజా కలం ప్రతినిధి)

కులగణన లేకుండా బీసీలకు న్యాయం ఎలా చేస్తారు. కులగణన నిర్వహిస్తేనే బీసీల సమగ్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ అభివృద్ధి ప్రత్యేక సలహాదారు వి హనుమంతరావు అన్నారు. శనివారం కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు.

బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. దేశ జనాభాలో బీసీల వాటా గణనీయంగా ఉన్నప్పటికీ, వారి జనాభాకు అనుగుణంగా రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని వి. హనుమంతరావు అన్నారు. జనాభా ఎంత ఉంటే, ఆ మేరకు అవకాశాలు, ప్రాతినిధ్యం కల్పించాలన్నదే కాంగ్రెస్ పార్టీ డిమాండ్ అని స్పష్టం చేశారు. జనగణనతో పాటు సమగ్ర కులగణన నిర్వహించి, ప్రతి సామాజిక వర్గం జనాభా, సామాజిక–ఆర్థిక పరిస్థితులు, విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలపై సమగ్ర సమాచారం సేకరించాలని కోరారు. కులగణన ఆధారంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**కేంద్రంపై హనుమంతరావు విమర్శలు**

కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలో బీసీలకు సంబంధించిన సమగ్ర కుల వివరాలను ఎందుకు స్పష్టంగా పొందుపరచడం లేదని ఆయన ప్రశ్నించారు.



దేశ జనాభాలో కీలక భాగమైన బీసీల సంఖ్య, వారి సామాజిక–ఆర్థిక స్థితిగతులు తెలియకుండా వారి అభివృద్ధికి సరైన విధానాలు ఎలా రూపొందిస్తారని ప్రశ్నించారు. "కులగణన లేకుండా బీసీలకు ఎంత న్యాయం జరుగుతుందో ఎలా నిర్ణయిస్తారు? బీసీల జనాభా లెక్కలు తేల్చకుండా వారికి సరైన వాటా ఎలా కల్పిస్తారు?" అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

**రాహుల్ గాంధీ బీసీల హక్కుల కోసం పోరాడుతున్నారు**

కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజలను ఐక్యం చేయడంతో పాటు సామాజిక న్యాయం, ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలను దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ముందుకు తీసుకెళ్లారని హనుమంతరావు తెలిపారు. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిరంతరం ప్రశ్నిస్తున్నారని, బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. పార్లమెంట్‌లో బీసీలకు న్యాయం చేసే విధంగా ప్రత్యేక చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. అంబేద్కర్ ఆశయాలే కాంగ్రెస్‌కు మార్గదర్శకం అని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని వి. హనుమంతరావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలు, పేదలు, అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన స్వాతంత్ర్యానికి అర్థమని పేర్కొన్నారు. బీసీల సమస్యలను పరిష్కరించాలన్నారు. బీసీలకు కేవలం ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే శాశ్వత విధానాలు అమలు చేయాలని హనుమంతరావు డిమాండ్ చేశారు.

బీసీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం, స్వయం ఉపాధికి తక్కువ వడ్డీ రుణాలు, చిన్న వ్యాపారాలకు ఆర్థిక సహకారం, వృత్తిదారులకు ఆధునిక పరికరాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని కోరారు. బీసీ యువతకు నైపుణ్య శిక్షణ, పోటీ పరీక్షల కోసం ప్రత్యేక కోచింగ్, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, వెనుకబడిన బీసీ కుటుంబాలకు గృహ, విద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలను ఓటు బ్యాంకుగా చూడొద్దు అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం కాకుండా, వారి అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలి అని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై హనుమంతరావు విమర్శలు చేశారు.

బీసీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం, విద్యా–ఉద్యోగ రంగాల్లో అవకాశాలు, ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన వనరులు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని అన్నారు. కులగణన కోసం ఉద్యమించాలన్నారు. స్వాతంత్ర్యం కోసం దేశ ప్రజలు ఏకమై పోరాడినట్టే, సామాజిక న్యాయం కోసం కులగణన సాధించే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని హనుమంతరావు పిలుపునిచ్చారు.

కులగణనతోనే బీసీల వాస్తవ జనాభా తెలుస్తుందన్నారు. జనాభా ప్రాతిపదికన వాటా దక్కితేనే బీసీలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్, జిల్లా గ్రంథాలయ సమస్త చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమా రాణి శ్రీనివాస్ , పండ్ల రాజు, గోనె శ్రీనివాస్, కామారెడ్డి విండో చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు భూమని బాలరాజ్, సాయిలు, చాట్ల రాజేశ్వర్, కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు, స్థానికవి ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది పూరీ జగన్నాథ థీమ్‌లో బాలాపూర్ గణేష్

**బాలాపూర్ గణేష్ కొత్త అవతారం: పూరీ జగన్నాథ ఆలయ రూపంలో దర్శనం**

**మరో అద్భుతానికి సిద్ధమైన బాలాపూర్ గణేష్ ఈసారి ఒడిశా జగన్నాథ థీమ్**

**మహేశ్వరం, ఆగస్టు 15, ప్రజా కలం:**

ప్రతి ఏడాది వినూత్న థీమ్‌లతో భక్తులను ఆకట్టుకుంటున్న బాలాపూర్ లడ్డూ గణేష్ ఈసారి మరో అద్భుత రూపంలో దర్శనమివ్వనున్నారు. గతంలో అరుణాచలేశ్వర ఆలయం, విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం, యాదాద్రి స్వర్ణగిరి ఆలయం, అయోధ్య శ్రీరామ మందిరం వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల నమూనాలతో భక్తుల మన్ననలు పొందిన బాలాపూర్ గణేష్, ఈ ఏడాది ఒడిశాలోని పవిత్ర పుణ్యక్షేత్రం పూరీ శ్రీ జగన్నాథ స్వామి ఆలయ థీమ్‌లో కొలువుదీరనున్నారు. ఈ అద్భుత ఆలయ నమూనాను ప్రతి సంవత్సరం సుధాకర్ రెడ్డి డెకరేటర్స్ రూపొందిస్తున్నారు. వారి కళా నైపుణ్యంతో తయారయ్యే ప్రతి రూపం భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను, భక్తి శ్రద్ధలను రెట్టింపు చేస్తోంది. ఈసారి జగన్నాథ స్వామి ఆలయ వైభవాన్ని కళ్లకు కట్టేలా డెకరేషన్ సిద్ధమవుతోంది. పూరీ ఆలయ గోపురం, ధ్వజస్తంభం, రథం తదితర అంశాలను ప్రతిబింబించేలా ఈ ప్రత్యేక దర్శనం ఉండబోతోంది. ఇది భక్తుల కళ్లకు పండుగలా,



హృదయాలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచనుంది.

గత సంవత్సరాల వైభవాన్ని కొనసాగిస్తూ, ఈ ఏడాది పూరీ జగన్నాథ ఆలయ థీమ్‌లో బాలాపూర్ గణేష్ దర్శనం భక్తులకు మరపురాని అనుభూతిని మిగల్చనుంది.

# వైద్య సేవలకు వరుస పురస్కారాలు

### - ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ మనోజ్‌రెడ్డి

### - మనోజ్‌రెడ్డికి మరో కలెక్టర్ అవార్డు

హైదరాబాద్, ఆగస్టు 15 (ప్రజా కలం ప్రతినిధి)

ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం. మనోజ్‌రెడ్డికి మరో అరుదైన గౌరవం దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా ఆయనకు అవార్డు లభించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా చేతుల మీదుగా డాక్టర్ మనోజ్‌రెడ్డి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, ముషీరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధ్యతాయుతంగా సేవలందిస్తున్నందుకు ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. వైద్య సేవల్లో చొరవ, ప్రజలకు అందుబాటులో ఉండటం, విధుల పట్ల అంకితభావం వంటి అంశాల్లో ఆయన పనితీరు గుర్తింపునకు కారణమైంది.

**ఇప్పటికే 7 అవార్డులు**

డాక్టర్ మనోజ్‌రెడ్డి వైద్య సేవలకు ఇప్పటికే పలు పురస్కారాలు లభించాయి. ఇప్పటివరకు ఆయన మొత్తం 7 అవార్డులు అందుకున్నారు. వీటిలో మూడు కలెక్టర్ అవార్డులు కావడం విశేషం. గతంలో కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, హరిచందన చేతుల మీదుగా ఆయన కలెక్టర్ అవార్డులు అందుకున్నారు. తాజాగా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా చేతుల మీదుగా



మరోసారి పురస్కారం అందుకోవడంతో ఆయనకు వరుసగా మూడో కలెక్టర్ అవార్డు దక్కినట్లైంది. వరుసగా అందుకుంటున్న ఈ పురస్కారాలు ప్రభుత్వ వైద్య రంగంలో డాక్టర్ మనోజ్‌రెడ్డి అందిస్తున్న సేవలకు దక్కుతున్న గుర్తింపుగా సహచరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, ముషీరాబాద్ ప్రాంత ప్రజలు ఆయనను అభినందించారు.

# సీఎం సభ ను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు

## సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 15( ప్రజా కలం):

సీఎం రేవంత్ సభ ను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు సభ విజయవంతం కోసం కష్టపడ్డ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని తానై ముందుండి నడిపిన జగ్గారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతిష్టాత్మకమైన స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్ర మాన్ని సంగారెడ్డి నుండి ప్రారంభించడం సంగారెడ్డి ప్రజలకు గర్వ కారణం అన్నారు. రాష్టం లో స్మార్ట్ రేషన్ కార్డుల తో పాటు పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోష కరం అన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com



## మహాదేవపురం డివిజన్‌లో CMC నిధులతో CC రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి మహాదేవపురం డివిజన్‌లోని RK టౌన్‌షిప్, శిల్పా ఫైన్ వ్యాలీ కాలనీల్లో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్ల సమస్యల పరిష్కారానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో జవీజ నిధుల నుంచి రూ.1.40 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టనున్న cc రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మహాదేవ్‌పూర్ డివిజన్‌లోని ప్రతి కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను కూడా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ళ సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర సంయుక్త కన్వీనర్ సమీర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేటి శ్రీనివాస్, కాలనీ ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వలిగొండ ఆగస్టు 15 ప్రజాకలం: 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని మండల వ్యాప్తంగా శనివారం పలు ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు,పాఠశాలలు,కళాశాలల్లో,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.తహసిల్దార్



కార్యాలయంలో తహసిల్దార్ దశరథ,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.పాఠశాలల్లో చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో ఆక ట్టుకున్నారు.ఈ కార్యక్రమాల్లో అధికారులు,ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉద్యోగిగా కొండం వెంకట్ రెడ్డి

### - రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం

బొమ్మలరామారం,ఆగస్టు 15 (ప్రజా కలం)

తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, బొమ్మలరామారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొండం వెంకట్ రెడ్డి విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందున జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికయ్యారు యాదాద్రి భువనగిరి జిల్లాలో శనివారం రోజున నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధికారులకు, మండల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి తో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన గోవింద్ తండా గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ (బిఎల్ఓ) ఇంద్రావత్ శాంతి, బొమ్మలరామారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సురేష్ కు ఉత్తమ ప్రశంస పత్రాలు అందజేశారు ఈ ప్రశంసా పత్రం ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా లోకల్ బాడీ అదనపు కలెక్టర్ భాస్కరరావు,జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకా రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవెజు చిస్తి,భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పాల్గొన్నారు

# సంగారెడ్డిలో సంక్షేమ శంఖారావం

- సీఎంకు నీలం మధు ఘన స్వాగతం..
- పేదల చేతికి స్మార్ట్ రేషన్ కార్డులు..
- మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ..
- కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన జోష్..





**పటాన్‌చెరు, ఆగస్టు 15 (ప్రజా కలం) ప్రతినిధి**

సంగారెడ్డి వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరోసారి తన ముద్ర వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి పర్యటనకు రాగా, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ ఘన స్వాగతం పలికారు. కంది ఐఐటీ హైదరాబాద్‌లోని హెలిప్యాడ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు.

అనంతరం సంగారెడ్డి ఐబీ అతిథి గృహం వద్ద జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి నీలం మధు పాల్గొ న్నారు..

**పేదల చేతికి స్మార్ట్ కార్డులు..**

అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనరసింహ, వివేక్ వెంకటస్వామి, ప్రజాప్రతినిధులతో కలిసి నీలం మధు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నియోజకవర్గాల అభివృద్ధి పనులపై చర్చ జరిగింది. చిట్కుల్‌కు చెందిన సంగన్నగారి సంతోష, రుద్రారంకు చెందిన కృష్ణవేణికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నూతన స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందడం పట్ల నీలం మధు ముదిరాజ్ సంతోషం వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్..**

గత పదేళ్లలో పేదలను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి సీఎం చేసిన దిశానిర్దేశంతో కార్యక్రమ ప్రాంగణంలో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

కార్యక్ర మంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# రిపోర్టర్ మనోహర్ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధం

--ప్రమాదంలో రూ.20 లక్షల ఆస్తినష్టం.

-- ఇంటిని పరిశీలించి రూ. 5,000/- వేల రూపాయల

చెక్కును అందజేసిన అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు.

**కుత్బుల్లాపూర్, ఆగస్టు15 (ప్రజా కలం)**

కూకట్పల్లి త్రినేత్రం రిపోర్టర్ గుండా మనోహర్ ఇల్లు శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఇల్లు పూర్తిగా దగ్ధమై సుమారు రూ. 20 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన ఫైర్ ఇంజిన్ తో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే మంటలు భారీగా చెలరేగడంతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ పూర్తిగా కాలిపోయింది. అదేవిధంగా విలువైన గృహోపకరణాలు మంటల్లో కాలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉంచిన రెండు తులాల 50 గ్రాముల బంగారు నగలు, 8 తులాల వెండి, రూ.28,000 నగదు, వస్తువులు,బట్టలు,




ఫర్నీచర్ ఇంటిలోని సామాగ్రి అంతా మంటల్లో కాలి బూడిదయ్యాయి. ఒంటిపై ఉన్న బట్టలతోనే మిగిలిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనతో నిరుపేద కుటుంబానికి చెందిన మనోహర్ కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ నేపథ్యంలో సంఘటన స్థలానికి కూకట్పల్లి ప్రెస్ క్లబ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్) అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు (జనరల్ సెక్రటరీ) ఇంటిని పరిశీలించి రూ. 5000/- వేల రూపాయల చెక్కును మనోహర్ కి అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ జర్నలిస్టు మిత్రులు, బిల్డర్లు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకులు మానవతా దృక్పథంతో స్పందించి, తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని పంపించి రిపోర్టర్ మనోహర్ కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కావున దాతలు కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అకౌంట్ నెంబర్ : 79086138295, IFSC Code: TGRB0000158 కి ఆర్థిక సాయం అందజేయాలని కోరారు.

# కరాటే వంటి యుద్ధ కళలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి..

### జివిఆర్.కరాటే అకాడమీ విద్యార్థుల కరాటే విన్యాసాలు..

### అభినందించిన జైళ్ల శాఖ డిజిపి. డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్




హైద్రాబాద్ ఆగస్టు 15(ప్రజాకలం న్యూస్)

స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కరెక్షన్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జివిఆర్.కరాటే అకాడమీ విద్యార్థులు అద్భుతమైన కరాటే ప్రదర్శనను నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కరాటే విన్యాసాలు, ఆత్మరక్షణ నైపుణ్యాలు క్రమశిక్షణతో కూడిన ప్రదర్శన కార్యక్రమానికి హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జైళ్ళశాఖ డిజిపి. డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ హాజరై జివిఆర్. కరాటే అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలను వీక్షించి అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ మాట్లాడుతూ కరాటే వంటి యుద్ధ కళలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, మనోధైర్యాన్ని పెంపొందించడంతోపాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ ఆత్మరక్షణ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా శిక్షణ తీసుకుంటూ ఇలాంటి ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని పేర్కొన్నారు. అకాడమీ విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ మార్గదర్శకత్వాన్ని ఆమె ప్రశంసించారు.

కార్యక్రమంలో సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణతో కూడిన కవాతు, అలాగే జివిఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన కరాటే విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో జైళ్ళశాఖ ఐజి రాజేష్,జైళ్ళశాఖ ఐజి.మురళీబాబు, డిఐజి.సంపత్, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్, చర్లపల్లి జైలు సూపరింటెండెంట్ ప్రమోద్,పిఏసి. చర్లపల్లి సూపరింటెండెంట్ భరత్, ఎస్.పి.డబ్ల్యూ. హైద్రాబాద్ వెంకట లక్ష్మి, జైల్ అకాడమీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి,జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ గోపాల్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**-తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి- జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**



యాదాద్రి భువనగిరి జిల్లా, ఆగస్టు 15 (ప్రజాకలం)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తోందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు శనివారం రోజున కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్,రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి,మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి తో కలిసి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లడుతూ ప్రజలకు భద్రత తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు మరింత పారదర్శకంగా, అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో 2,51,513 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాలకు భారీగా నిధులను మంజూరు చేస్తున్నది అని అన్నారు ఏప్రిల్-2025 మాసము నుండి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.మొత్తం 5034 టన్నులకు గాను కిలోకు రూ.49.11 పైనలు చొప్పున మొత్తం రూ.24,73,20,420/- ప్రభుత్వం నిధులు వినియోగిస్తుందన్నారు.ఆగస్ట్, సెప్టెంబర్,అక్టోబర్ 2026 మూడు నెలలకు గాను ఒకేసారి రేషన్ పంపిణీ చేయుటకై 15,104 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కేటాయించడం జరిగిందన్నారు. దీనికిగాను మొత్తం రూ.74,19,61,260/- ప్రభుత్వం నిధులు వినియోగిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరంటు, సబ్సిడీ గ్యాస్ సిలెండర్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.గత ప్రభుత్వం పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వడం జరగలేదని , ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా ముఖ్యమంత్రి ఒక గొప్ప ఆలోచన చేసి ముఖ్యమంత్రి ఏ బియ్యం అయితే తింటున్నారో అవే బియ్యం ప్రతి పేద కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడంతో కడుపు నిండా అన్నం తినడం జరుగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ...రాష్ట్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించడం ఎంతో మేలు అని అన్నారు జిల్లాలో అర్హులైన లబ్ధిదారులందరికీ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేద కుటుంబాల వారి కోసం మీసేవ కేంద్రాల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యం దుర్వినియోగం కాకూడదనే ఉద్దేశంతో టీ-రేషన్ యాప్ ద్వారా రేషన్ బియ్యం పంపిణీ పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.రేషన్ షాపుల ద్వారా అందించే బియ్యంను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల,ఆర్డీవోలు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, బొమ్మలరామారం పిఎసిఎస్ చైర్మన్ సింగిర్తి మల్లేశం, తుర్కపల్లి పిఎసిఎస్ చైర్మన్ శంకర్ నాయక్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## సమరయోధుల త్యాగాల ఫలితమే

**మనకు సిద్ధించిన స్వాతంత్ర్యం..**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తుంగతుర్తి రవి**

మేడిపల్లి ఆగస్టు 15(ప్రజాకలం న్యూస్)

ఎంఎంసి బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లిలోని పలు కాలనీలతో పాటు అమ్మఒడి అనాథాశ్రమం, మాతృ అభయ ఫౌండేషన్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నాయక్, రమేష్,బలరాం, సోమయ్య, అమర్నాథ్,కాటపాక కుమార్, జయందర్,పంగ రాజు,ప్రణయ్, సాయిరాంగౌడ్, శ్రవణ్,సుధాకర్,అమీర్,యేసు,శరత్, కపిల్,యూత్ నాయకులు,ఆయా కాలనీల కమిటీ సభ్యులు,ప్రజలు, అనాధ ఆశ్రమాల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

మేడిపల్లి ఆగస్టు 15(ప్రజాకలం న్యూస్)

80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ లోని బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరయోధులు వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబెర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంతారం గ్రామంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చేవెళ్ల/షాబాద్ ఆగస్టు 15(ప్రజాకలం న్యూస్)

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలోని అంతారం గ్రామంలో



80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అంతారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఈగ ప్రభాకర్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్లు,మాజీ సర్పంచులు,గ్రామ పెద్దలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



శేర్లింగంపల్లి ఆగస్టు 15.
ప్రజా కలం న్యూస్ ప్రతినిధి:

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ హాజరయ్యారు. ముందుగా సీపీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" ఆలపించారు.

ఈ సంధర్భం గా సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ,, స్వాతంత్ర్యశీ సాధించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని సీపీ అన్నారు. అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందినప్పటికీ రాజ్యాంగ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలు, చట్టాల అమలులో సమస్యల కారణంగా స్థిరత్వాన్ని సాధించలేకపోయాయని, భారతదేశం మాత్రం బలమైన ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థతో 80 ఏళ్లుగా స్థిరంగా ముందుకు సాగుతోందని తెలిపారు. దేశం సాధించిన ప్రగతికి ప్రతి భారతీయుడు గర్వపడాలని అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా వస్తున్న ఆర్థిక, భౌగోళిక, వాణిజ్య, సాంకేతిక మార్పులు, అంతర్జాతీయ సవాళ్లను భారత్ సమర్థంగా ఎదుర్కొంటూ స్వయం సమృద్ధి దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని సీపీ తెలిపారు. హైదరాబాద్, తెలంగాణ శాస్త్ర, సాంకేతిక, ఫార్మా రంగాల్లో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని తెలిపారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలవాలన్నది మన లక్ష్యమని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు దేశ ఆర్థిక వ్యవస్థ, పరిశ్రమలు, సాంకేతిక రంగం, ఉపాధి అవకాశాలు మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు, పరిశ్రమలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ద్వారా అభివృద్ధికి పోలీస్ శాఖ తన వంతు సహకారం అందిస్తుందని, ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం కల సాకారం అవుతుందని సీపీ అన్నారు.

హైదరాబాద్‌లో పరిశ్రమలు, ఐటీ సంస్థలు, ఇతర పెట్టుబడులు పెరగాలంటే శాంతిభద్రతలు కీలకమని, ఈ విషయంలో పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని సీపీ అన్నారు. ప్రజా కేంద్రిత పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు, పరిశ్రమలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు సైబరాబాద్ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. శాంతిభద్రతలను సమర్థంగా నిర్వహించడం ద్వారా హైదరాబాద్ అభివృద్ధికి, మరిన్ని పెట్టుబడులు రావడానికి పోలీసులు తమ వంతు సహకారం అందిస్తున్నారని చెప్పారు.

విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన నలుగురు పోలీసు సిబ్బందికి ఉత్తమ సేవా పతకాలు, మరో 15 మంది పోలీసు సిబ్బందికి సేవా పతకాలను సీపీ అందజేశారు. పతకాలు అందుకున్న వారిని అభినందించి, ఇదే అంకితభావంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబాలకు చెందిన చిన్నారులకు బహుమతులు అందజేసి, వారితో కలిసి సీపీ డా. ఎం. రమేష్ ఫోటోలు దిగారు. చిన్నారులతో ముచ్చటించి వారికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, సైబరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, ఎస్ఓటీ (రారా) డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఏడీసీపీలు, ఏసీపీలు, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య**

వేములవాడ, ఆగస్టు 15 ( ప్రజా కలం ప్రతినిధి) :

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్-143 రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వేములవాడ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు,అనంతరం జర్నలిస్టులంతా కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు,దేశభక్తిని చాటుతూ 'జై జవాన్.. జై కిసాన్.. వందేమాతరం.. భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేశారు,అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భగత్‌సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తదితర మహనీయుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు,దేశం కోసం పోరాడి అమరులైన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ప్రతి భారతీయ పౌరుడి బాధ్యత అని అన్నారు. మహనీయులు కలలుగన్న సమసమాజ స్థాపన, సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు,ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజల



సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వాలు, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాత్రికేయులు తమ వంతు బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, ముఖ్య సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, జితేందర్‌రావు, నేరెళ్ల కమలాకర్, ఉపాధ్యక్షులు సీహెచ్ దేవరాజు,వొరగంటి విష్ణు, కోశాధికారి పంపరి నాగరాజు, సీనియర్ పాత్రికేయులు జిల్లా రమేష్, కంటాల విజయ్, సెక్రటరీ ఫహద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జింక శ్రీధర్, దెబ్బేటి ప్రవీణ్, శ్రీరామోజు వేణు, సంటి రాజేందర్, కొడెం గంగాధర్, షబ్బీర్, పండుగ స్వామి, ఆసిమ్, లక్ష్మణ్, వేణు, బండి హరీష్, ఇమ్రాన్, సోహెల్ అజరొద్దీన్, శివ, బుస్స కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్రం దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మౌలాలి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వినోద్ యాదవ్

మల్కాజిగిరి,ఆగస్టు 15 (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మౌలాలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వినోద్ యాదవ్ 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ అసోసియేషన్ వారు నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనులు కులాలకు మతాలకు అతీతంగా పోరాడి తెచ్చుకున్న స్వాతంత్రం భారత స్వాతంత్రామని వారి త్యాగాలను నేటి యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మతాలకు సాంప్రదాయాలకు వేరువేరు ఆచారాల వారు భారతదేశంలో ఉన్నప్పటికీ స్వాతంత్ర ఉద్యమంలో అందరూ ఒకటే పోరాడారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద భాస్కర్,షఫీ, శ్రీనివాస్,చందు తదితరులతోపాటు పార్టీ నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



### - జాతీయ జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
### - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు. - ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన.
### - ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ.

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 15 ( ప్రజా కలం ప్రతినిధి) :** దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసినహొస్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి.. వందనం చేశారు, ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, పోలీస్, మున్సిపల్, గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

శకటాల ప్రదర్శన..

వ్యవసాయ, ఉద్యానవన శాఖ, చేనేత జౌళి శాఖ, మత్స్య శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, అగ్ని మాపక శాఖ, ఆర్టీసీ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, పౌర సరఫరాల, సర్వే అండ్ రెవెన్యూ శాఖ, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పనులు, వివరాలు, పథకాలతో రూపొందించిన శకటాలు ప్రదర్శించారు.

స్టాళ్ల ప్రదర్శన

అలాగే గ్రామీణ అభివృద్ధి శాఖ, వ్యవసాయ, ఉద్యానవన, పోలీస్ శాఖ, 17వ బెటాలియన్, అటవీ శాఖ, లీడ్ బ్యాంక్ తదితర శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తదితరులతో కలిసి పరిశీలించారు. వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు, మంచి శకటాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, నగదు అందజేసి అభినందించారు.

మహిళా సంఘాల సభ్యులకు ఈ స్కూటీ, ఈ ఆటోల పంపిణీ

స్త్రీ నిధి ద్వారా జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు ఈ స్కూటీ, ఈ ఆటో లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ అతిథులతో కలిసి పంపిణీ చేశారు,రూపాయలు లక్ష విలువైన ఈ స్కూటీలు 24 మందికి, రూపాయలు 14 లక్షల 25 వేల విలువైన ఈ ఆటోలను అందజేశారు.

120 కోట్లకు పైగా రుణాలు..

855 మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు రూ. 100 కోట్ల 12 లక్షలు, అలాగే 847 సంఘాలకు స్త్రీ నిధి రూ. 20 కోట్ల 66 లక్షల రుణాలను పంపిణీ చేశారు.

దివ్యాంగులకు..

టీవీ సీ సీ స్కీమ్ కింద జిల్లాలోని పలువురు దివ్యాంగులకు ఆటో, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ పంపిణీ చేశారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన దుంపేటి కుమారస్వామికి ఎలక్ట్రిక్ ఆటో, గుర్రంవాణిపల్లికి చెందిన కంది తిరుమల్ రెడ్డి, ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన కొమిరె పరశురాముకు హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఏవో రాంరెడ్డి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంగంపేటలో మెరిసిన విద్యార్థులు..

**-చదువులో సత్తా.. నగదు బహుమతులు..**

**-మంగంపేటలో ర్యాంకర్లకు ఘన సన్మానం..**

**-స్వాతంత్ర్య దినోత్సవరోజు.. విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం..**



పటాన్ చేరు,ఆగస్టు 15 (ప్రజా కలం) ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ పరిధిలోని మంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంద శాతం ఫలితాలు సాధించి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించి నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడంతో పాటు ప్రతిభావంతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మంగంపేట గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎండీ ఖదీర్ విద్యార్థుల ప్రతిభను గుర్తించి తనవంతుగా నగదు బహుమతులు అందజేశారు. పాఠశాలలో మొదటి ర్యాంకు సాధించిన నందకిషోర్‌కు రూ. 5,000,రెండో ర్యాంకు సాధించిన మౌనికకు రూ. 3,000, మూడో ర్యాంకు సాధించిన ముస్కాన్ బేగంకు రూ. 2,000 నగదు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎండీ ఖదీర్ మాట్లాడుతూ, విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదులని,చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు మరింత అవసరమని పేర్కొన్నారు

వంద శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలో ర్యాంకర్లకు నగదు బహుమతులు అందించడం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రతిభకు గుర్తింపు లభించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. చదువులో ముందుండే విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఇతర విద్యార్థుల్లోనూ పోటీతత్వం, పట్టుదల పెరుగుతుందని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, పాలపు లక్ష్మణ్, రూపేరావ్ లక్ష్మణరావు, మచ్చుకూరి నాగార్జున, గౌరీకుమార్, గౌరీ రమేష్, కుమ్మరి బాల్ నరసింహ, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్‌కు 'బెస్ట్ రీజినల్ మేనేజర్' అవార్డు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:15 ఆగష్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిద్దిపేట రీజియన్ ప్రాంతీయ మేనేజర్ ఇ.రాజయ్య (రాజు)ను ప్రతిష్ఠాత్మక "బెస్ట్ రీజినల్ మేనేజర్"



అవార్డుతో ఘనంగా సత్కరించారు. జిల్లాలో అత్యుత్తమ బ్యాంకింగ్ సేవలను అందించడంతో పాటు సమర్థవంతమైన ఆర్థిక సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన చూపిన అంకితభావం, నిబద్ధతను గుర్తిస్తూ తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్యను అభినందించిన మంత్రి, బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ తదితరులు పాల్గొని రాజయ్యకు అభినందనలు తెలిపారు. ఈ గౌరవప్రదమైన కార్యక్రమం బ్యాంకింగ్ రంగంలో ఆయన సేవలకు గుర్తింపుగా నిలిచింది.

## ఎల్కల్ ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవీ, సౌండ్‌బార్ అందజేత.

దుబ్బాక ప్రజాకలం ఆగష్టు 15.

ఎల్కల్ యువ నాయకుడు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో



ఎల్కల్ వాలీబాల్ యువ సభ్యులు కలిసి ఎల్కల్ ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవీ, సౌండ్‌బార్‌ను అందజేశారు. విద్యార్థుల అభ్యాసానికి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడేలా ఈ సౌకర్యాన్ని అందించడం జరిగింది. పాఠశాల విద్యార్థుల కోసం స్మార్ట్ టీవీ, సౌండ్‌బార్ అందించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు యువతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్ గౌడ్, రతన్, మనోజ్ గౌడ్, నాగరాజు వడ్లకొండ, బద్రీనాథ్ చారి, నవీన్ జాల, మంగలి గణేష్, దానబోయిన స్వామి, జాల శ్రీకాంత్, మీ సేవ రాజు, పిట్ల నరేష్, శ్రీను ధోనపల్లి, సాయి మార్కంటి, వడ్లకొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





## బండ చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మల్కాజిగిరి,ఆగస్టు 15 (ప్రజా కలం ప్రతినిధి)

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బండ చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ వై ప్రేమ కుమార్ అసోసియేషన్ నాయకులతో కలిసి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహనీయుల యొక్క సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్రావు,శంకర్ రావు, కిషోర్,రామకృష్ణ, రాము,నలీం,లఖన్ అక్తర్,రఫీక్,తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన**

**హైదరాబాద్ మోచి సంఘం అధ్యక్షుడు బైరి మురళి**



హైదరాబాద్:15ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ మోచి సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హైదరాబాద్ మోచి సంఘం అధ్యక్షుడు బైరి మురళి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బైరి మురళి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు అమూల్యమైనవని అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మోచి సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ సమాజ పురోగతికి,కుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. యువత ఉన్నత విద్యను అభ్యసించి ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ తుకారాం,బస్తీ ప్రెసిడెంట్ స్వామి, సెక్రటరీ పెంటయ్య,సీనియర్ నాయకులు బలరాం,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మల్కాజిగిరి, ఆగస్టు 15(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలరాజ్ జాతీయజండా ఎగురవేయగా కార్యదర్శి విశాల్, రెహమాన్,పవన్, సంగమేశ్వర్,మనోహర్, సుబ్బారావు,కుమ్మరి రాజు,మహేందర్, నాగరాజు,సత్య, ప్రభాకర్,శివ, జ్యోతి కుమార్,దుర్గాప్రసాద్, ఎన్వి రమణ,సహదేవ్, జి కుమార్ పాల్గొన్నారు. వేడుకలు అనంతరం సమావేశాన్ని నిర్వహించుకుని ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన నిర్ణయాలపై పలు అంశాలనుపై చర్చించారు.



## రామచంద్రాపురంలో త్రివర్ణ సంబరాలు

**-త్యాగాల స్ఫూర్తితో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..**

పటాన్‌చేరు, ఆగస్టు 15 (ప్రజా కలం) ప్రతినిధి

దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ రామచంద్రాపురం డివిజన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా నర్సింగ్ గౌడ్ దేశ, రాష్ట్ర ప్రజలతో పాటు రామచంద్రాపురం డివిజన్ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ఇంటింటా త్రివర్ణ పతాకం పిలుపుతో ప్రతి పౌరుడు జాతీయ జెండాను గర్వంగా ఎగురవేసే స్ఫూర్తి పొందారని నర్సింగ్ గౌడ్ తెలిపారు. దేశభక్తి భావనను ప్రజల్లో మరింత బలోపేతం చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ.నాయకులు అనిల్, మోనేష్, తదితరులు పాల్గొన్నారు..



## రెండవ వార్డులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గజ్వేల్:15 ఆగష్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండవ వార్డులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గోలి మమత



సంతోష్, వార్డు ప్రతినిధులు, ప్రముఖులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహానీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని, వార్డు లో సకాలంలో వీధి దీపాలు వేసి, వీధి దీపాలను బంద్ చేసిన వ్యక్తులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ తాళ్ల నరేష్ గౌడ్ నాయకులు విరాహత్ ఆలీ,సిరాజ్ షాదుల్, హజీరా,ఉదయ్, ఆర్కే శ్రీను,విష్ణు వర్ధన్ రెడ్డి, పోస్ట్ శ్రీను, రుక్క రెడ్డి, వై శ్రీనివాస్ ,ఉప్పల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## రాధిక జ్ఞాపకార్థం పాఠశాలలకు సౌండ్ సిస్టమ్, ప్లేట్ల వితరణ

### విద్యార్థుల కోసం వాటర్ ప్యూరిఫైయర్, పండ్ల పంపిణీ

గజ్వేల్ నియోజకవర్గం:15ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కుకునూర్‌పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



విద్యార్థులకు దివంగత రాయపోలు రాధిక జ్ఞాపకార్థం ఆమె భర్త రాయపోలు పర్శరాములు పలు సౌకర్యాలను అందించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టమ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్, మధ్యాహ్న భోజనం కోసం విద్యార్థులకు ప్లేట్లను అందజేశారు. అలాగే విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలకు అవసరమైన సౌండ్ సిస్టమ్,వాటర్ ప్యూరిఫైయర్,భోజన ప్లేట్లను అందించిన దాత రాయపోలు పర్శరాములు సేవా నిరతిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. దాతల సహకారం పాఠశాలల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెర్కా నాగరాజు, నరేష్,కార్తీక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీలో ఘనంగా శిశు మందిర్ విద్యార్థుల తిరంగా ర్యాలీ

### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

కూకట్ పల్లి, ఆగస్టు 15, ప్రజా కలం ప్రతినిధి:

80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేపీహెచ్‌బీ కాలనీలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు కాలనీలోహాఘనంగా 'తిరంగా ర్యాలీ' నిర్వహించారు.హా చిన్నారులు చిట్టి చేతులతోహాజాతీయ జెండాలు పట్టుకుని భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో కాలనీలో తిరగడంతో అందరి మనస్సులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు కాలనీలో భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో తిరగడంతో పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి నియోజకవర్గం బిజెపి ఇన్ ఛార్జ్, నిజామాబాద్ జిల్లా బిజెపి ఇన్‌ఛార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ నాయకులు విజిత్, రాష్ట్ర డాక్టర్స్ సెల్ కన్వీనర్ డా రామకృష్ణ, నర్వ పవన్, మేడ్చల్ అర్బన్ ఐటీ సెల్ కన్వీనర్ పాల్గొని ర్యాలీని ప్రారంభించారు.హాఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూహా భావితరాల్లో దేశభక్తిని, జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కొనియాడారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే దేశ సంస్కృతి, సంప్రదాయాలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## దేశ అభివృద్ధిలో యువతే కీలకం



కూకట్ పల్లి, ఆగస్టు 15, ప్రజా కలం ప్రతినిధి:

దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ఉందని, ఉన్నత చదువులు, నూతన ఆవిష్కరణల ద్వారా దేశ అభివృద్ధి లో విద్యార్థి యువకులు నవ భారతాన్ని నిర్మించాలని కోరారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కేంద్రంలో గల కేటీఆర్ కాలనీ లో, కె.పి.హెచ్.బి. హౌసింగ్ బోర్డు కాలనీ 7వ ఫేస్ లో, మహాదేవపురంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిధిగా జె ఎన్ టి యూ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ హాజరై మాట్లాడారు. యువత ప్రస్తుతం జెన్ జీ కాలంలో ఉన్నామని, విద్యార్థుల శక్తి ఎలాంటిదో దిల్లీలో, జార్ఖండ్ లో చేసిన ఉద్యమాల వల్ల ప్రపంచం చూసిందని తెలిపారు. విద్యార్థులకు అన్యాయం జరిగితే ఎలాంటి ఉద్యమాలకైన వెనుకాడబోమని తెలిపారు. యువత మత్తు వైపు కాకుండా, తెలివితో తేజస్సు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధికోసం సైనికుల్లా పనిచేయాలని సూచించారు. అనంతరం కాలనీ లో ఉన్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్ను పెన్సిల్ పంపిణి చేసి, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ సొసైటీ అధ్యక్షులు సర్దార్ కరణ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, ప్రవీణ్ కుమార్, మహేందర్ సింగ్, సూర్జిత్ సింగ్, దీపక్ సింగ్, అర్జున్ గోవింద్ సింగ్, కె.పి.హెచ్.బి హోసింగ్ బోర్డు కాలనీ పాస్టర్ జె.డి. దానియేలు, నవీన్, ఐజయ్య, లోకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

**- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు**

**- రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ..**

**- ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం: మంత్రి పొన్నం ప్రభాకర్**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి:15ఆగస్టు ( ప్రజా కలం ప్రతినిధి)

అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడమే ప్రజా ప్రభుత్వ క్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట పట్టణంలోని వైశ్య కన్వెన్షన్ భవనంలో శుక్రవారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారికి కొత్తగా 16 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ఏడాది పొడవునా అర్హత ఉన్న వారికి కార్డులు అందిస్తామని చెప్పారు. రేషన్ కార్డుతో పాటు ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. గతంలో ఎన్నో ఏళ్లుగా రేషన్ కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.06 కోట్ల రేషన్ కార్డులు, 3.60 కోట్ల యూనిట్లు ఉన్నాయని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ కొత్త పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ రోజు నుంచి కొత్త పెన్షన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని, వికలాంగులు,వితంతువులు తదితర అర్హులకు రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో మొదటి దశలో 3,500,రెండో దశలో 2,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 70 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించామని, ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశామని, త్వరలో మరిన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు రానున్నాయని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. మహిళలను బస్సులు,పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ తదితర రంగాల్లో యజమానులుగా తీర్చిదిద్దుతున్నామని, వారికి నాణ్యమైన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ కే.హైమావతి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు.

గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం,సబ్సిడీ గ్యాస్ తదితర ఆరు గ్యారంటీలతో పాటు ఇందిరమ్మ చీరలు, రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందన్నారు. 99 రోజుల కార్యాచరణ ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని తెలిపారు. పారదర్శకత కోసం స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్,రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, జిల్లా లైబ్రరీ చైర్మన్ ధరిపల్లి చంద్రం,రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, ఆర్డీవోలు,ఆర్టీఏ మెంబర్ సూర్యవర్మ, మార్కెట్ కమిటీ,ఆత్మ కమిటీ చైర్మన్లు,సర్పంచ్‌లు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయవరం పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గజ్వేల్ నియోజకవర్గం:15 ఆగస్టు

( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం రాయవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బూడిద రమేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వేడుకల్లో పాఠశాల హెచ్‌ఎం మంజుల,ఉపాధ్యాయులు జయశ్రీ, స్వామి పాల్గొని విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బూడిద రమేష్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని




దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రామస్థుల సమక్షంలో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.

## పటాన్‌చెరులో స్వాతంత్ర్య సంబరాలు

### పటాన్‌చెరులో స్వాతంత్ర్య సంబరాలు..

### క్రీడాకారుడికి రూ.50 వేల ప్రోత్సాహకం..

పటాన్‌చెరు, ఆగస్టు 15 (ప్రజా కలం) ప్రతినిధి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పటాన్‌చెరు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జీహెచ్‌ఎంసీ, మండల



పరిషత్ అభివృద్ధి అధికారి, తాసిల్దార్ కార్యాలయాలతో పాటు మైత్రి మైదానంలో జాతీయ జెండాలను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల కవాతు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పటాన్‌చెరులో కేజీ నుంచి పీజీ వరకు విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నామని,విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్రీడాకారుడికి రూ.50 వేల ప్రోత్సాహకం: శ్రీలంకలో బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపిన నర్రా వీరస్వామికి ఎమ్మెల్యే జీఎంఆర్ రూ.50 వేల బహుమతి అందించారు. కవాతు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు ఎమ్మెల్యే సొంత నిధులతో రూ.3.80 లక్షల బహుమతులు అందించారు. యువజన వికాస సమితి ఆధ్వర్యంలో 80 అడుగుల జాతీయ జెండాతో ప్రత్యేక పరేడ్ ఆకట్టుకుంది. కవాతులో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మంజీరా ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల మొదటి మూడు స్థానాలు సాధించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో శాంతినికేతన్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పటాన్‌చెరు, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల నిలిచాయి. అధికారులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు..



## కాసుల లక్ష్మయ్య జ్ఞాపకార్థం గా వాటర్ ట్యాంకర్ బహుకరణ చేసిన సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్

మహేశ్వరం, ఆగస్టు 15,(ప్రజా కలం)

తన తండ్రి కాసుల లక్ష్మయ్య జ్ఞాపకార్థం గా వాటర్ ట్యాంకర్ బహుకరణ చేయడం జరిగిందని సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామంలో మాజీ సర్పంచ్ కాసుల సురేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ 79




సంవత్సరాలు పూర్తి చేసుకుని 80 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేడు స్వతంత్ర దినోత్సవం అని తెలియజేస్తూ ప్రజల బాధ్యతలు తెలిసిన వ్యక్తిగా గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని గ్రామ ప్రజలకు వాటర్ సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో వాటర్ ట్యాంకర్ ని స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అందజేసినట్టు గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గంతో పాటు పెద్దలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్టు తెలిపారు.

## వడ్డేపల్లిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

దుబ్బాక ప్రజాకలం ఆగస్టు 15.

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో సర్పంచ్ రాజగారి రేణుక ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రేణుక జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం ఉన్నత ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఏఈఓ స్వర్ణలత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రభుత్వ పాలన లక్ష్యం

### మంత్రి దామోదర రాజనర్సింహ.

సంగారెడ్డి ప్రతినిధి
ఆగస్టు 15 ( ప్రజా కలం):

నెహ్రూ, ఇందిరమ్మ అందించిన సంక్షేమ స్ఫూర్తితో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ, రాష్ట్ర



అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. పేదలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. మహిళా సాధికారతకు రూ. 225 కోట్ల రుణాల పంపిణీ మహిళా సాధికారతలో భాగంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 225 కోట్ల విలువైన బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మంత్రి పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకోవడంతో పాటు చిన్నతరహా వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని ఈ సందర్భంగా వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రశంసలు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అద్భుతంగా ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టీజీఐఐసీ మాజీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఫహీం, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రతి పౌరుడికి స్వతంత్ర ఫలాలు అందాలి

### ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మ గళ్ళ రాజు

కందుకూరు, ఆగస్టు 15,(ప్రజా కలం)

కందుకూరు మండల కేంద్రంలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా కందుకూరు ఇన్స్పెక్టర్ మహేందర్ ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మ గళ్ళ రాజు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే ఈ స్వతంత్ర దినోత్సవం 80వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జెండా కార్యక్రమానికి హెడ్ కానిస్టేబుల్ రాజు, మండల కార్యదర్శులు, యాదగిరి, ప్రవీణు, రాహుల్, పప్పు కవిత బాలరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సిద్దిపేట:15 ఆగస్టు 2026

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ కే. హైమావతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. దేశ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రావిరాల చౌరస్తాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించిన గోనెమోని కుమార్

### ఎవరు వచ్చినా రాకపోయినా 38 సంవత్సరాలుగా ఒకే టైం కు జెండా ఆవిష్కరణ

మహేశ్వరం, ఆగస్టు 15,(ప్రజా కలం)

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిర్యాల చౌరస్తా లో గోనెమోని కుమార్ ఆధ్వర్యంలో



నిర్వహించినారు. ఈ సందర్భంగా గోనెమోని కుమార్ మాట్లాడుతూ గత 38 సంవత్సరాలు నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 15, 26 జనవరి అక్టోబర్ 2 గాంధీ జయంతి కార్యక్రమాలు అన్ని ప్రతి సంవత్సరం రావిర్యాల గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకు దేశభక్తి మీద ఎంతో ప్రేమ గౌరవం ఉందని అన్నారు. ఎంతో మంది త్యాగ ఫలాలే మనకు ఈ స్వాతంత్రం వచ్చిందని వారు అన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 15, జనవరి 26,రావిరాల గ్రామం గాంధీ బొమ్మ చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరుగుతుందని కుమార్ తెలిపారు. దీనికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరు వచ్చినా రాకపోయినా గత 38 సంవత్సరాలుగా ఉదయం 7 :00 కి జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుందని ఇలాంటి సమస్య వచ్చినా ఒకే సమయానికి ఆవిష్కరణ చేయడం అంటే మామూలు విషయం కాదని గ్రామ ప్రజలు నాయకులు అందరి సహకారంతో చేయడం జరుగుతుందని తెలిపారు. జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సర్దార్ పటేల్ యువజన సంఘం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ

### సర్దార్ పటేల్ యువజన సంఘం వద్ద అధ్యక్షులు పులియోజు వెంకటాచారి

మహేశ్వరం, ఆగస్టు 15, ప్రజా కలం:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రావిరాల గ్రామంలో సర్దార్ పటేల్ యువజన సంఘం వద్ద అధ్యక్షులు పులియోజు వెంకటాచారి ఆధ్వర్యంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటాచారి మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాఫలం వల్ల మనకు నేడు స్వాతంత్ర్యం వచ్చిందని ఆయన అన్నారు. నేటి యువత స్వాతంత్ర్య వీరులు త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డివిజన్ అధ్యక్షుడు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్

మహేశ్వరం, ఆగస్టు 15: ప్రజా కలం :

మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ నగర్ ప్రభుత్వ పాఠశాల, భగత్‌సింగ్ నగర్ బస్తీ దవాఖాన, వెంకటేశ్వర కాలనీ రోడ్ నంబర్ 5, భగత్‌సింగ్ నగర్ ఫేజ్–2 ప్రాంతాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని నాయకులు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్స్ కాలనీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకానికి గౌరవం సమర్పించారు. దేశభక్తి నినాదాలతో ఆయా ప్రాంతాల్లో వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య



మహేశ్వరం, ఆగస్టు 15,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్‌పేట్ సర్కిల్--16, జీహెచ్ఎంసీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం నాడు దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య తో పాటు వివిధ విభాగాల అధికారులు, సెక్షన్ హెడ్‌లు, రెగ్యులర్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పిసిసి కార్యదర్శి యేల్మెటి అమరేందర్ రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 15,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి బాలాపూర్ 62 డివిజన్ బాలాపూర్, మల్లాపూర్, జల్పల్లి మున్సిపాలిటీలోని కొత్తపేట లో భారతదేశ 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పిసిసి కార్యదర్శి యేల్మెటి అమరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, జలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బామ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రావుల లింగం, మాజీ సర్పంచ్ మమ్మద్ గని, మాజీ డిప్యూటీ సర్పంచ్ సదానంద్, వరికుప్పల సురేష్ రాజ్, ఆనంద్, మేకల కిరణ్ ,నిఖిల్ యాదగిరి, సుదర్శన్, మహేష్, సాయి, చంటి, బన్నీ, అబూబిన్ ,ఆఫీస్ సాబ్, ఫరాన్, కిరణ్ ఆంజనేయులు రామస్వామి, జగ్గు , జగదీష్,



కొమరయ్య, మల్లేష్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గజ్వేల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు

గజ్వేల్:15 ఆగస్టు 2026

గజ్వేల్ ఏరియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా




అసోసియేషన్ సభ్యులు దేశభక్తి,జాతీయ సమైక్యతను చాటుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పేర్ల దేవదాసు,జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లుతో పాటు సీతా యాదగిరి,జనగాం రాజాగౌడ్, పబ్బ సాయిరాం,రుక్మయ్య, కపర్తి వేణు,సురం సత్యం, నగేష్,సంతోష్,శ్రీనివాస్, బాలకృష్ణ,మహిపాల్, బారు అరవింద్,ఇప్ప బాలరాజు, భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గజ్వేల్–ప్రజ్ఞాపూర్:15 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొలిచెలిమి భవాని కర్ణాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. యువతలో దేశభక్తి,జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించాలని,వార్డు అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచెలిమి స్వామి,దావత్ శ్రీనివాస్, పరశురాములు,నవీన్,రమేష్,మల్లేశం, ప్రసాద్,ఎల్లం,వార్డు ప్రముఖులు, వార్డు సభ్యులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

